ప్రజాశక్తి

బుధవారం 26 జులై 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కంచికచర్ల మండలం చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగు ఉధృతి

'ముంచిన' వానలు

● వాగుల ఉధృతితో రాకపోకలు బంద్ ● పంటలు మునక

● కొండ చరియలు విరిగిపడి నాలుగు ఇళ్లు ధ్వంసం, మహిళకు గాయాలు

నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, వత్సవాయి, తిరువూరు, గంపలగూడెం, మైలవరం : ఎడతెరిపిలేని వర్షాలతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. పలు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. విజయవాడలో కొండ చరియలు విరిగిపడి ఓమహిళ గాయపడింది. వరంగల్ జిల్లా పాకాల చెరువు నుండి వస్తున్న వరద ఖమ్మం జిల్లా మీదుగా ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద రాజీవ్ మునేరు డ్యాంకు చేరింది. దీంతో డ్యాం నిండి దిగవకు ప్రవహిస్తూ లింగాల బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిరిస్తోంది. బ్రిడ్జిపైకి నీరు ప్రవహిస్తోంది. దీంతో వత్సవాయి ఎస్ఐ అభిమన్య అక్కడ బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. రాత్రి వేళలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. హెచ్చరిక బోర్డులనూ ఏర్పాటు చేశారు. జగ్గయ్యపేట – వైరా రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. వరద నీరు తగ్గేంతవరకు వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. తిరువూరు మండలంలో వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో రెవెన్యూ, పోలీసు అధికారులు వాగుల వద్ద ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పోలీసు సిబ్బందిని కాపలా ఉంచారు. తిరువూరు మండలం చౌటపల్లి– జికొత్తూరు గ్రామాల మధ్య ఉన్న ఎదుళ్ళవాగు, అక్కపాలెంవాగు వంతెలపై వరద నీరు ప్రవహిస్తోంది. వంతెన ఖానాలవద్ద అడ్డుపడిన తాటి మొద్దులను తొలగించారు. వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలతో గంపలగూడెం కట్టలేరు వంతెన మళ్లీ మునిగింది. వేసిన

విజయవాడలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నేత బాబూరావు, అంతర్‌చిత్రంలో గాయపడిన మహిళ

తాత్కాలిక రహదారి పూర్తిగా ధ్వంసమయ్యే పరిస్థితి ఏర్పడింది. దీంతో సుమారు 20 గ్రామాల ప్రజల రాకపోకలకు మరి కొంతకాలం బ్రేక్ పడే దుస్థితి ఏర్పడింది. నందిగామ మండలం కూడలి పల్లెంపల్లి నుండి మధిర మండలం చిలుకూరు వద్ద కట్టలేరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నందిగామ, వీరులపాడు (మిగతా 6లో)

15 వేల ఎకరాల్లో పంట నష్టం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్నాయి. దీంతో కృష్ణాజిల్లాలోని తొమ్మిది మండలాల్లో 15 వేల ఎకరాలకుపైగా వరి పంట ముంపుకు గురైంది. కాల్వలు, డ్రైన్లు పొంగడంతో వర్షపు నీరు పొలాల్లోకి చేరింది. కొన్ని ప్రాంతాల్లో రెండు అడుగుల మేర నీరు నిలిచింది. వర్షపు నీరు డ్రైన్లు లాగకపోవడంతో పొలాల్లో అడుగు లోతు నీరు నిలిచింది. మచిలీపట్నం, పెడన, గుడ్లవల్లేరు, గూడురు, బంటుమిల్లి, కత్తివెన్ను, మొవ్వ, చల్లపల్లి, మోపిదేవి, మండలాల్లో 15 వేల ఎకరాల్లో వివిధ రకాల పద్ధతిల్లో సాగు చేస్తున్న వరి పంట నీట మునిగింది. కొన్ని ప్రాంతాల్లో (మిగతా 6లో)

బ్యారేజికి వరద నీరు

దిగువకు 7,400 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానది ఎగువ ప్రాంతం నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజికి వరద నీరు వచ్చి చేరుతోంది. మంగళవారం సాయంత్రం 3 గంటల సమయానికి ప్రకాశం బ్యారేజికి 7,400 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. దీంతో బ్యారేజికి చెందిన 10 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 12 అడుగుల వరకు నీటి మట్టం ఉందని ఎస్ఇ టిజెహెచ్ ప్రసాదబాబు తెలిపారు. వచ్చిన వరద నీటిని (మిగతా 6లో)

కొండ చరియలు విరిగిపడి నాలుగిళ్లు ధ్వంసం

బాధితులను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో విజయవాడలో కస్తూరిబాయిపేటలో కొండ చరియలు విరిగిపడి నాలుగు ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అరుణ అనే మహిళ తలకు తీవ్ర గాయాలయ్యాయి. కొండ చరియలు విరిగిపడిన ధ్వంసమైన ఇళ్లను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఇంకా కొండచరియలు పడతాయనే భయాందోళనలో ప్రజలు ఉన్నారని అన్నారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉందని (మిగతా 6లో)

పిహెచ్‌సిలకు షోకాజ్ నోటీసులు

జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు ఖర్చు చేయడంలో 22 పిహెచ్‌సిలు వెనుకబాటు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి) వైద్యాధికారులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.గీతాబాయి మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నిధులు ఎందువల్ల ఖర్చు చేయలేకపోయారో 24 గంటల్లో సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన, అత్యవసర మందుల కొనుగోలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య పరిస్థితి మెరుగుదలకు జాతీయ ఆరోగ్య మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది నిధులు విడుదల చేస్తోంది. ఈ నిధులను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సలహా కమిటీ సూచనల మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జూన్ క్వార్టర్ వరకు జిల్లాలోని 50 పిహెచ్‌సిలకు రూ.5.42 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జూన్ నెలాఖరు నాటికి రూ.4.50 కోట్లు ఖర్చు చేయగా, ఇంకా రూ.91,23,685 ఖర్చు చేయాల్సి ఉంది. జిల్లాలోని 22 పిహెచ్‌సిల వారు ఈ నిధులు ఇంకా ఖర్చు చేయాల్సి ఉంది. వీటిని ఎందుకు ఖర్చు చేయలేదు? వాటిని ఎప్పటిలోపు ఖర్చు చేస్తారో సమాధానం ఇవ్వాలని సంబంధిత వైద్యాధికారులకు డిఎంహెచ్ఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పిహెచ్‌సిల సలహా మండలి (మిగతా 6లో)

చర్చనీయాంశంగా రక్షణనిధిపై కరపత్రాలు

ప్రజాశక్తి - తిరువూరు : ఎస్‌సి సామాజిక వర్గంలోని ఓ వర్గంవారు తిరువూరు ఎంఎల్ఎ కొక్కిలిగడ్డ రక్షణనిధిని అవమాన పరుస్తూ, కించపరుస్తూ ముద్రించి పంపిణీ చేయించిన కరపత్రాలు హాట్ టాపిక్‌గా మారాయి. వైవిపి కార్యకర్తలే కాకుండా సామాన్యుల్లో సైతం కరపత్రాలలోని అంశాలపైనే జోరుగా చర్చ జరుగుతోంది. దీంతో పలువురు వైసిపి నాయకులు కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సతీష్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. "జగన్ ముద్దు– రక్షణనిధి వద్దు' అంటూ ముద్రించిన కరపత్రాలను నియోజకవర్గంలో పంపిణీ చేవారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేసుకుని ఈనెల 22న రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే రక్షణనిధి తిరువూరులో నిర్వహించిన ర్యాలీలో కొందరు ఈ కరపత్రాలను పంపిణీ చేయడం చర్చనీయాంశమైంది. ఈకరపత్రాల పంపిణీలో తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ పాత్ర ఉందని వైసీపీలో పలువురు కార్యకర్తలు, కౌన్సిలర్లు చెబుతున్నారు. ఎందుకంటే ఒప్పందం ప్రకారం ప్రస్తుత చైర్‌పర్సన్‌గా ఉన్న గత్తం కస్తూరిబాయి రెండేళ్లు మాత్రమే కొనసాగుతారని, ఆ తర్వాత మూడేళ్లు మోదుగ ప్రసాదు చైర్మన్‌గా ఉండేలా ఒప్పందం (మిగతా 6లో)

విజయవాడ ధర్నా చౌక్‌లో ఆటో, మోటారు కార్మికుల మహాధర్నా

విజయవాడ లెనిన్ సెంటరులో ధర్నా

వార్తలు లోపలి పేజీల్లో

ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ధర్నాలో నేతల డిమాండ్ - వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికుల నిరసన

మణిపూర్ సిఎం రాజీనామా చేయాలి

ప్రజా సంఘాల ధర్నాలో మాజీ మంత్రి వడ్డే డిమాండ్

సైనిక పాఠశాలకు నందిగామ విద్యార్థుల ఎంపిక

కర్ల అవినాష్

ప్రజాశక్తి- నందిగామ : చందర్లపాడు మండలం పొక్కునూరు గ్రామానికి చెందిన కర్ల అవినాష్ ప్రతిష్టాత్మక కోరుకొండ సైనిక పాఠశాలకు ఎంపికయ్యాడు. కోరుకొండ సైనిక పాఠశాలలో ఇంటర్ మీడియట్ వరకూ చదివే అవకాశం ఉంటుంది. అవినాష్ నందిగామలోని కల్కి సైనిక, నవోదయ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందాడు. ఈ సెంటర్ నుండి ఇద్దరు సైనిక పాఠశాలకు మరో నలుగురు నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం ఈ ప్రాంతానికి గర్వకారణం. ఈ విద్యార్థి తండ్రి కర్ల శ్యామ్ సామాజిక సేవారంగాల్లో ఉంటూ ప్రస్తుతం జాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.

ట్యాంకర్ క్యాబిన్‌లో మంటలు

ప్రజాశక్తి - కంచికచర్ల : విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో కంచికచర్ల శివసాయి క్షేత్రం సమీపంలో ఫ్లైయాష్ ట్యాంకర్ క్యాబిన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన సంఘటనలో డ్రైవర్ అప్రమత్తం కావటంతో పెను ప్రమాదం తప్పింది. సేకరించిన సమాచారం మేరకు మంగళ వారం ఇబ్రహీంపట్నం సమీపంలో గల వీటీపియస్ నుండి అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీకి ఫ్లైయాష్ ట్యాంకర్ బయలుదేరింది. కంచికచర్ల బైపాస్ రోడ్డులో శివసాయి క్షేత్రం సమీపంలోలోకి రాగానే ట్యాంకర్ క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ లారీని రోడ్డుపై నిలిపి కిందకు దూకాడు. ఇంతలో విషయం తెలుసుకున్న నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డులో వచ్చే ఇతర వాహనాలను నిలిపి వేశారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ట్యాంకర్ క్యాబిన్‌లో ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు.

మంటల్లో ట్యాంకర్

తాంతియా కుమారిని సత్కరించిన నాగూర్

తాంతియా కుమారిని సత్కరిస్తున్న నాగూర్

ప్రజాశక్తి - భవానీపురం : రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు రంగారావు కుమార్తె లాం తాంతియా కుమారి నియమి తులైన సందర్భంగా మంగళ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆమెను మాజీ పీసీసీ మైనార్టీ సెల్ కో –ఆర్డినేటర్ షేక్ నాగూర్ శాలువాతో సత్కరించి అభినందించారు. రానున్న రోజుల్లో లాం తాంతియా కుమారి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి తండ్రి స్థానాన్ని కష్ణా జిల్లాలో భర్తీచేసి పేద బడుగు బలహీన వర్గాలకి అండగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

ఆంజనేయశాస్త్రి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాకరపర్తి భావనారాయణ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగాధిపతి డాక్టర్ ఆంజ నేయశాస్త్రి సేవలు అభినంద నీయ మని ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్టూరి ఆనందసుధాకర్, గోపిశెట్టి మల్లయ్యలు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగాధిపతి డాక్టర్ జీవీఎస్‌ఆర్‌ఎన్‌ఎస్‌ఏ శాస్త్రి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సందర్భంగా అభినందన సత్కార కార్యక్రమం ఆ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టూరి ఆనంద సుధాకర్, గోపిశెట్టి మల్లయ్యలు మాట్లాడారు.

ఫ్లిప్‌కార్ట్ ఎడ్జ్ ద్వారా ఎస్‌ఎంఎస్‌ఇ డిజిటల్ సేవలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్వదేశీ ఈ కామర్స్‌మార్కెట్‌లో ఉన్న ఫ్లిప్‌కార్ట్ ఎంఎస్‌ఎంఈల డిజిటల్ సేవలను వేగవంతం చేసినట్లు ఫ్లిప్‌కార్ట్ మార్కెటింగ్ హెడ్ రాకేష్ కృష్ణన్ అన్నారు. నగరంలోని ఫ్లిప్‌కార్ట్ షోరూమ్ నందు ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ సంస్థ నూతనంగా ఫ్లిప్‌కార్ట్ ఎడ్జ్ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా ఆన్‌లైన్ వ్యాపార అవకాశాలను ఉపయోగించుకోవడంలోనూ, ఫ్లిప్‌కార్ట్ వ్యాపారాన్ని మరింతగా పెంచుకోవడంలో ఉపయోగపడుతుందన్నారు. ఇటీవల కాలంలో అన్ని కార్యకలాపాలు డిజిటల్‌గా మారాయని తెలిపారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగిందని ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి యంగ్రపల్లి భాను తెలియజేశారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా మంగళవారం జగ్గయ్య పేటలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జడ్పీ హైస్కూల్, చెగు విద్యాలయం, నాగార్జున, విశ్వభారతి, జే ఆర్ సి, శ్రీరాం అమ్మాని, వాగ్దేవి తదితర విద్యాసంస్థలకు వెళ్లి నోటీసులు ఇచ్చి పిల్లలను బయటకు పంపించి బందు పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ప్రభుత్వ నూతన భవనాలను కట్టిస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చి మూడు సంవత్సరాల వుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను అనుగుణంగా ప్రీ మెట్రిక్ విద్యార్థులకు 2000 పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు 3000 రూపాయలు చొప్పున పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుంటే పెద్ద ఎత్తైన ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.

అసైన్డ్ భూమి లబ్ధిదారులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన దళిత, మైనార్టీలకు చెందిన అసైన్ భూములు మండలంలోని చిల్లకల్లు రెవిన్యూ పరిధిలో గల కొంగర మల్లయ్య గట్టు సమీపంలోని ఆర్ఎస్ నెంబర్ 133/2 133/3, 261 నుండి 269 మరియు 127, 1 నుండి 8 వరకు గల 70.28 ఎకరాల భూమికి సంబంధించి పట్టాలు ఇవ్వాలని కోరుతూ వత్సవాయి మండలం భీమవరం గ్రామస్తులైన లబ్ధిదారులు మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ వత్స వాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన 40 మంది దళిత, మైనార్టీ కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు 1974 నుండి ఆ భూమిని సేద్యం చేసుకుంటున్నారని, గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వానికి ఆ భూములకు పట్టాలు ఇప్పించాలని విన్నవించుకున్నామని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ భూమిని సేద్యం చేసుకుంటున్నా రైతులకు పట్టాలివ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని కాబట్టి అసైన్ భూములు సాగు చేసుకుంటున్న తమకు పట్టాలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామల రవి, జే నాగరాజు, వీరబాబు, సుబ్బారావు, పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సాయం

పుస్తకాలందజేస్తున్న కరీముల్లా

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గుర్రం జాషువా 52వ జయంతి సందర్భంగా ముస్లిం చైతన్య వేదిక చదువుకునే పిల్లల కోసం తమ వంతు సహాయం అందిస్తామని ముస్లిం చైతన్య వేదిక కన్వీనర్ దుబాయ్ కరీముల్లా ప్రకటించారు. మంగళవారం నవాబుపేట గ్రామంలో యాపిల్ క్లినిక్‌ఎల్వీఆర్ చారిటబుల్ ట్రస్ట్ రవి ద్వారా గవర్నమెంట్ స్కూల్ లేక అక్కడ ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఆడపిల్లలు పుస్తకాలు లేక స్కూలు యాజమాన్యం ఫీజులో డిస్కౌంట్ ఇచ్చినా కట్టలేక ఇబ్బందులు పడుతుంటే వారికి సహాయం చేశారు. మంచి మార్కులతో పాసైన పెద్ద పాపకు తేజ డివిఆర్‌లో ఫ్రీ సీటు ఇచ్చారు. యూనిఫామ్ పుస్తకాల బిల్లు బకాయిలు చెల్లించి చదువుకు సహకరించారు. పిల్లల చదువుకు ఎలాంటి సహాయం కావాలన్నా ఎప్పుడూ ముందుంటామని కరిముల్లా తెలిపారు .ఈ కార్యక్రమంలో నందిగామ పురపాలక సంఘం 6వ వార్డ్ కౌన్సిలర్ యాకూబ్ అలి(కట్టప్ప),యల్వి రవి, అలీం పాల్గొన్నారు.

'తాతయ్యకు సామినేని గెలుపు భయం'

సమావేశంలో పాల్గొన్న వైసిపి నేతలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పలు అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను గెలుపు ఖాయమని భావించిన టిడిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఉదయభాను చేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలే ఆయన గెలుపును ఖాయం చేశాయని, ఇది జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య నిరాశ, నిస్పహకు గురై ఏం మాట్లాడుతున్నారో అర్థంకావడం లేదని, చౌకబారు విమర్శలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపిం చారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, కొలగాని రాము, కాశీ కిషోర్, ఎస్టీ విభాగం అధ్యక్షులు బద్దు నాయక్, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కూల్చొద్దని బాధితురాలి దీక్ష

దీక్షలో కూర్చున్న పంగులూరి మరియమ్మ, తదితరులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఈలప్రోలు గ్రామంలో కామన్ సైట్ వివాదం నెలకొంది. కామన్ సైట్‌లో ఇల్లు ఎలా కడతారంటూ పంగులూరి రామలక్ష్మయ్యకి చెందిన ఇంటిపై ఈలప్రోలు గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు కోర్టులో కేసు వేశారు. న్యాయస్థానం ఆదేశాలతో కామన్ సైట్‌లో ఇంటిని ఖాళీ చేయాలని ప్రభుత్వ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఇంటిని కూలగొట్టడానికి అధికారులు ప్రయత్నించడంతో తమకు న్యాయం చేయాలని పంగులూరి మరియమ్మ అలియాస్ అరుణ ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. దీక్షకు దిగిన లక్ష్మయ్య వద్దురాలు అరుణకు మద్దతుగా దీక్షలో బంధువులు కూర్చున్నారు. గ్రామంలోని ఒక వర్గం తమపై కక్ష్య సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు.కావాలనే తమపై కక్ష్య కట్టి కోర్టు ద్వారా వేధిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. 2007లో తమకు ఇంటి పట్టా ఇచ్చారని కానీ ఇచ్చిన స్థలం నిర్మాణానికి అనుకూలంగా లేకపోవడంతో వేరే స్థలాన్ని కేటాయించమని అప్పటినుంచి అడుగుతూనే ఉన్నామని తర్వాత వచ్చిన ప్రభుత్వంలో సైతం ఇవ్వలేదని దీంతో ప్రస్తుతం ఉన్న సర్పంచ్ దష్టికి మళ్లీ ఈ విషయాన్ని తీసుకెళ్లామని దీంతో స్పందించిన సర్పంచ్ మిగతా వారిని కూడా సంప్రదించి అందరి అంగీకారంతో నిర్మాణం చేపట్టుకోమన్నారు. అందర్నీ సంప్రదించిన పిమ్మట ఇల్లు కట్టుకున్నట్టు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తన పరిస్థితిని అర్థం చేసుకుని అధికారులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

టమాటాల పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : తెలుగుదేశం పార్టీ పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేస్తున్న టమోటాలకు విశేష ప్రజాదరణ లభిస్తోందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. టమోటాల ధర పెరుగుదలకు నిరసనగా టమోటాల రేటు తగ్గేంతవరకూ తెలుగుదేశం నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్‌మీరాల ఆధ్వర్యంలో ప్రజలకు రాయితీపై కిలో రూ. 30 లకే టమోటాలను అందచేస్తున్నట్లు తెలుగు దేశం యువనాయకులు కాండ్రేగుల రవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా 19వ రోజు మంగళ వారం 40వ డివిజన్ ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని ఎస్ కన్వెన్షన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టమోటాలను ప్రజలకు అందచేశారు.

చందాపురంలో ఓట్ల సర్వే...

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం చందాపురం గ్రామంలో 69వ బూత్ పరిధిలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికి తిరిగి కొత్త ఓటర్ల నమోదు చేశారు. డోర్ నెంబరు ఫొటోలు తప్పుగా ఉన్న వాటిని సరిచేసుకొని ఆధార్ కార్డు ప్రకారం డోర్ నెంబరు ఫొటోలు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 69 పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న ప్రజలకు సలహాలు సూచనలు అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా డెవల ప్మెంట్ కోఆర్డినేషన్, మోనిటరింగ్ కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హను మంత రావు ఇంటింటికి తిరిగి ఓట్లు నమోదు చేశారు.

కొత్త విషయాలు తెలుసుకోవడం ఉపాధ్యాయ వృత్తిలోనే సాధ్యం

ప్రజాశక్తి - గంపలగూడెం: నిరంతరం కొత్త విషయాలను తెలుసుకోవడం ఉపాధ్యాయ వృత్తిలోనే సాధ్యమని స్థానిక మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. మంగళవారం మండలంలోని పెనుగలను జడ్పిహెచ్‌ఎస్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుల సముదాయ సమావేశం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందిం చవచ్చని వివరించారు. కార్యక్రమంలో కాం ప్లెక్స్ చైర్మన్ ఎం కృష్ణఫర్, రిసోర్స్ పర్సన్ ఎం రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి సాయం

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని దుంగిరాలపాడు గ్రామానికి చెందిన కాలసాని కష్ణ ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనాడు. చెయ్యికి ఇన్ఫెక్షన్ రావడంతో తానా ఫౌండేషన్ సహకారంతో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తన్నీరు అజయ్ కుమార్ బాధితునికి లక్ష రూపాయలు చెక్కు అంద జేశారు. ఈ నగదును తానా ఫౌండేషన్ యూఎస్ఏ ఇండియా ద్వారా సమకూర్చినట్లు అజయ్ తెలిపారు.

వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమం

ప్రజాశక్తి - గంపలగూడెం: పేద, మధ్యతరగతి ప్రజలకు వైసీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ కార్యక్రమాలు సాధ్యమని గొల్లపూడి సర్పంచ్ పొట్రు వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 11 రకాలకు చెందిన 2,166 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఎంపీడీవో వైపీ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పి ముత్తయ్య, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విద్యార్థి దశలోనే సమాజంపై అవగాహన అవసరమని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన సంస్థ కార్యాలయంలో సమాజ అభివద్ధి కార్యక్రమాలలో శిక్షణ పూర్తి చేసుకున్న పలు కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్షేత్ర స్థాయిలో ప్రజల జీవన విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై విద్యార్థులు అవగాహన పొందుతారని తెలిపారు.

ఘంటసాలలో నీట మునిగిన పొలాలు

గుడ్లవల్లేరులో రోడ్లు జలమయం

బంటుమిల్లిలో...

వర్షాలతో ముమ్మరంగా వ్యవసాయ పనులు

• పలుచోట్ల పంట పొలాలు మునక • రోడ్లు జలమయం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్న కళ్లల్లో ఆనందం నెలకొంది. గత కొంతకాలంగా వర్షాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కసారిగా వర్షాలు పడటంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని రైతులు చెబుతున్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** వర్షానికి పలు గ్రామాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. గుడ్లవల్లేరు జీన్స్‌పేట, ఫస్ట్ వార్డ్‌లో రోడ్లన్నీ మునిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వడ్లమన్నాడు నుండి భీమవరం వెళ్లే రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పంట పొలాలు నీటి మునిగాయి. నారుమడులు సైతం నీటిలో మునిగాయి. నారుమడల మునిగిపోవడంతో నారుకు కొరత ఏర్పడుతుందని, అధిక ధరకు కొనాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి:** నాగేశ్వరావుపేట, ఆముదాలపల్లి, జయపురం, లక్ష్మీనారాయణపురం, పెద్ద తుమ్మిడి, చిన్న తుమ్మిడి పరిసర ప్రాంతాల్లో పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. **ప్రజాశక్తి-పమిడిముక్కల:** వర్షాల వల్ల లంకపల్లి, మంటాడల్లో పొలాలు నీట మునిగాయి. మండలంలో సుమారు వెయ్యి ఎకరాలకుపైగా పొలాలు నీట మునిగాయి. **ప్రజాశక్తి-ఘంటసాల:** ఘంటసాల మండల పరిధిలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లంకపల్లి, దాలిపర్రు, మాజేరు గ్రామాలలోని పొలాలు మొత్తం నీట మునిగాయి. నారుమళ్లు పూర్తిగా నీట మునిగి మురుగునీరు బయటకి పోయే పరిస్థితి లేకపోవడంతో వరి మొక్కలు కుళ్లిపోతున్నాయి. వేసవికాలంలో డ్రైనేజ్ మరమత్తు పనులను చేయవలసిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి డ్రైన్లు ఎగదనడంతో మురుగునీరు పోయే పరిస్థితి లేక పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైన్లలో పుడుకుపోయిన తూటుకాడ గుర్రపు డెక్క వెంటనే తొలగించి పంట నష్టం కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

నేడు ఎపివిటియుఎస్‌సి రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-గుడివాడ: ఈ నెల 26వ తేదీన విజయవాడ రాఘవయ్య పార్క్ దగ్గర ఎంబివికె భవనంలో కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జరిగే రాష్ట్రవ్యాప్త సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి అన్నారు. గుడివాడ సిఐటియు కార్యాలయంలో ఏపీ వి టి యు ఎస్ సి రాష్ట్ర సదస్సు పోస్టర్ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ సదస్సులో ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తులో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోకుండా కాలయాపన చేస్తుందన్నారు. అట్లాగే ప్రభుత్వ రంగ సంస్థలో ఉన్న విద్యుత్ ని ప్రైవేట్ వాళ్ళకే కారుచౌకగా కట్టపెట్టేస్తూ ఉద్యోగుల్ని నడిబజార్లో వదిలేసిన పరిస్థితి ఉందన్నారు. కాబట్టి దీని మీద రాష్ట్రవ్యాప్తంగా బుధవారం కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల సదస్సు జరుగుతుంది కాబట్టి విద్యుత్తులో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులందరూ ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సిఐటియుగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగే విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ ఇచ్చిన పిలుపుతో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి హఫీజా పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా నగరంలోని పలు ప్రయివేటు విద్యా సంస్థలు మంగళవారం మూతపడ్డాయి. ఎఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, ఎన్‌యుఎస్ఐ, ఎఐఎస్ఎ, ఎఐఎస్‌బి విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపు ఇవ్వడంతో నగరంలోని ప్రయివేటు విద్యా సంస్థలు ముందుగానే సెలవు ప్రకటించాయి. ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటించారు. అయితే ప్రభుత్వ విద్యాలయాలు మాత్రం యథావిధిగా కొనసాగాయి. నగరంలోని ప్రయివేటు స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని 235 స్కూల్స్‌కు ముందుగానే సెలువు ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు నిరసన వ్యక్తం చేయడంతో విద్యార్థి సంఘ నేతలను పోలీసులు అరెస్టు చేసి గుణదల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు వి.జాన్సన్‌బాబు, శివారెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, టిఎన్ఎస్ఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా జనరల్ సెక్రటరీ పి.చరణ్ సాయి, ఎఐఎస్ఎ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కొత్తపల్లి మహేష్, గురికే అఖిల్, ఎఐఎస్ఎఫ్ నగర నాయకులు అయ్యప్ప, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు నెల్లూరి అశోక్, ఎఐఎస్ఎ జోజిబాబులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.జాన్సన్‌బాబు, శివారెడ్డి మాట్లాడుతూ 3, 4, 5 తరగతులు విలీన ప్రక్రియ ఆపాలని, టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఫీజుల దోపిడీని అరికట్టాలని, జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని, జివో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే రానున్న కాలంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నిర్మాణాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి సురేష్

తుది దశకు స్మృతివనం పనులు : ఆదిమూలపు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా స్వరాజ్ మైదానంలో నిర్మాణం జరుపుకుంటున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతివనం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారని మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. నగరంలోని స్వరాజ్ మైదానంలో నిర్మాణం జరుపుకుంటున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం స్మృతివనం పనులను మంగళవారం మంత్రి ఆదిమూలపు సురేష్, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్‌లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ కె.అనిల్‌కుమార్, మేనేజర్ కె.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

కార్మిక సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ: కర్షక కార్మిక రాష్ట్ర సదస్సును ఈ నెల 30వ తేదీన జరగనుందని, ఆ సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. గుడివాడ సుందరయ్య భవనంలో కార్మిక కర్షక రాష్ట్ర సదస్సు గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలలో ఈరోజున కేంద్ర ప్రభుత్వం మొత్తం ఆ చట్టాలు రద్దుచేసి ఇవాళ నాలుగు కోడ్ లుగా తీసుకురావడం జరిగిందని, అది కార్మికులు శ్రామికులకు కూడా అన్యాయం చేయటమే అన్నారు. రైతులు, కార్మికుల సమస్యల మీద చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సొంటి ఉమామహేశ్వరరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని, సిఐటియు నాయకులు హఫీజా తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టులో ఎపిఎన్‌జిఒ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఆగస్టు 21, 22 తేదీలలో నిర్వహించనున్న ఏపిఎన్జివో అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు విజయవాడ నగరం వేదిక కానుందని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కె.శివరెడ్డి తెలిపారు. అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏ విద్యాసాగర్ అధ్యక్షతన మంగళవారం విజయవాడ గాంధీ నగరంలోని ఏపిఎన్జివో అసోసియేషన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘమైన చరిత్ర కలిగి ఉద్యోగుల సమస్యల ప్రధాన ఎజెండాగా ఏపిఎన్జివో అసోసియేషన్ కొనసాగుతుందన్నారు. ప్రతిష్టాత్మకమైన ఏపిఎన్జివో అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను ఈసారి విజయవాడ నగరంలో నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివరెడ్డి మాట్లాడుతూ గత రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు కరోనా కారణంగా నిర్వహించుకోలేకపోయామన్నారు. జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్టిఆర్ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల విజయవంతానికి జిల్లా తాలుక నగర కార్యవర్గ సభ్యులు సహకరించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యండి ఇక్బాల్, పి.రమేష్, బి. సతీష్ కుమార్, డి. విశ్వనాథ్, రామకష్ణ, యం రాజుబాబు, నాగేంద్రరావు, బి.వి. రమణ, సిహెచ్ దిలిప్ కుమార్, జి. గోపాలకష్ణ, కె.శివలీల, నగర తాలుక కార్యవర్గ సభ్యులు ఇసి మెంబర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.శివారెడ్డి

జగనన్న సురక్షతో ప్రజల వద్దకే పాలన

ప్రజాశక్తి-పమిడిముక్కల: జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఎండిఒ సుధాప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలంలోని అయినంపూడి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పలు ధ్రువీకరణ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగ బేబీ, ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గింజల సీతారామయ్య, మాజీ సర్పంచ్ బొల్లా సాంబశివరావు, విజయదుర్గ, తిరుమలశెట్టి బోసుబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ:** జగనన్న సురక్షతో ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడే సర్టిఫికెట్లు సత్వరమే అందడం ప్రభుత్వ గొప్పతనానికి నిదర్శనమని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో 33, 34 వార్డుల లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, వైసిపి నాయకలు సింగిరెడ్డి గగరిన్, లోయ రాజేష్, నైనవరపు శేషుబాబు, వెంపల అప్పారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం):** బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైసిపి యువజన విభాగ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, ఎపి నాటక రంగ డైరెక్టర్ నక్కా గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసిపిదే గెలుపు ఖాయమన్నారు. కంద్రిక, కొయ్యూరు, రంగన్నగూడెం సింగన్నగూడెం సచివాలయాల పరిధిలోనూ జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అవిరినేని శేషగిరి, ఎంపిపి ఎర్రగుళ్ల నగేష్, జడ్పిటిసి కొమరవెల్లి గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి:** మండలంలోని తొమ్మిది సచివాలయాల పరిధిలో 5,838 ధ్రువపత్రాలను అర్హులైన పేదలకు అందించడంలో సఫలీకతం అయినట్లు ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మోపర్రు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపల్లి రాజేశ్వరి, ఎంపీపీ గోగం సురేష్, వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు గోళ సోమేశ్వరరావు, జూపల్లి వెంకటరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, తహసిల్దార్ కార్యాలయ ఏవో టి.వాణి, పంచాయతీ కార్యదర్శి ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): ఉంగుటూరు మండలం మణికొండ గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని శేషగిరిరావు కోరారు. **ప్రజాశక్తి-గన్నవరం:** మండలంలోని మానికొండ-2 గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్.స్వర్ణలత, ఎంపిటిసి సభ్యులు ఎన్.మత్తయ్య, ఉపాధ్యక్షులు వి.కుసుమ ధ్రువపత్రాలు అందజేవారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఫణి ధూర్జటి, పంచాయతీ కార్యదర్శి జి.రత్నకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాపులపాడులో...

పమిడిముక్కలలో...

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

కలెక్టర్, విఎంసి కమిషనర్‌కు యూనియన్ నేతల వినతి

కలెక్టర్‌కు, కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాశీనాథ్ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ మునిసిపల్ కార్పొరే షన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూని యన్ (సిఐటియు) నేతలు మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ నగర పాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్, వాటర్ వర్కర్స్, డ్రైనేజి, పార్కు, వెహికల్ డిపో కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) మ్యాన్ హోల్స్ క్లీనింగ్, మరమ్మతులు వంటి ప్రమాదకర పనులను మున్సిపల్ కార్మికులతో చేయిస్తూ వారి ప్రాణాలతో అధికారులు చెలగాటమాడుతున్నారని పేర్కొ న్నారు. ఇటీవల లబ్బీపేటలో మాణిక్యాలరావు అనే కార్మికుడు మ్యాన్ హోల్‌లో పని చేస్తూ మృత్యువాత పడ్డాడని గుర్తు చేశారు. కార్మికులకు ఆదివారం, పండుగ దినాల్లో పూర్తిగా సెలవు ఇవ్వాలని, పార్క్, మాపింగ్, వాటర్ అండ్ డ్రైనేజి కార్మికులకు రూ.21 వేల వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్‌లలో చోటు చేసుకున్న తప్పు లను సరిదిద్దాలని కోరారు. ప్రమాద కర పనుల్లో కార్మికుడు మరణిస్తే రూ.20 లక్షలు నష్ట పరిహా రంగా చెల్లించాలని, ప్రమాద బీమా రూ.25 ప్రమాద బీమా చెల్లించాలని, ప్రీమియం సొమ్మును విఎంసినే చెల్లించేలా చూడాలని కోరారు. కార్మికులకు రక్షణ పరికరాలు అవ్వాలని, ప్రతి శ్యానిటరీ డివిజన్ కార్యాలయాల్లో మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్మికులకు రద్దయిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పిహెచ్ డ్రైవర్లకు, లైసెన్స్ ఉన్న క్లీనర్లు 11 మందికి ప్రమోషన్, పర్మినెంట్ వారికి యూనిఫాం, విఎంసి బ్యాంకులో అప్కాస్ వారికి సభ్యత్వం ఇవ్వాలని, ఎక్సెల్ ప్లాంట్లో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.డేవిడ్, అధ్యక్షులు ఎస్.జ్యోతిబసు, నాయకులు జి.లక్ష్మి టి.తిరుపతమ్మ, జి.కష్ణవేణి, ఎం.నరేంద్ర, పి.మహేష్, నల్ల శీను పాల్గొన్నారు.

28న హైకోర్టు నూతన సిజె ఠాకూర్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈనెల 28వ తేదిన ప్రమాణస్వీకారం చేయనున్నారని ఇందుకు సంబంధించి అవస రమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు సంబం ధిత అధికారులకు సూచించారు. జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణస్వీకరం ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టర్ విడిది కార్యాలయం లో ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, డిసిపి విశాల్ గున్ని, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుప్కర్, డిఆర్‌ఒ కె. మోహన్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ప్రొటోకాల్ డైరెక్టరు బాలసుబ్రహ్మణ్యంరెడ్డిలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లా డుతూ స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జస్టిస్ ఠాకూర్ ప్రమాణస్వీకారానికి సంబంధించి ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.

నివాసయోగ్యమైన గృహాలు కేటాయించాలి : దోనేపూడి కాశీనాథ్

కలెక్టర్ వినతిపత్రం ఇస్తున్నకాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక నిర్వాసితులకు నివాసయోగ్యమైన గృహాలను కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. కృష్ణలంక 20, 21 డివిజన్ల పరిధిలోని కృష్ణా నది రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న 153 మంది నిర్వాసితులతో కూడిన సంతకాల సేకరణ పత్రాన్ని సిపిఎం నేతలు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావుకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ఫేజ్-3 కింద ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న 153 మంది నిర్వాసితులకు విఎంసి అధికారులు ఆర్ఆర్ పేటలో కేటాయించిన గృహాలు నివాసయోగ్యంగా లేవని అన్నారు. కనీసమైన వసతులు లేకపోగా, ఆ గృహాలన్నీ దెబ్బతిని పోయాయని అన్నారు. పేదలకు అనువైన గృహాలు కేటాయించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తాను బాధ్యత తీసుకుంటానని కలెక్టర్ హామీనిచ్చినట్లు నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 20వ డివిజన్ నాయకులు కె లక్ష్మీనారాయణ, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా వరుణ్ కార్డియాక్ సెంటర్ సేవలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాడి రైతులకు రూ.10 వేల విలువ గల మాస్టర్ హెల్త్ పరీక్షలు, రూ.25 వేల విలువ గల ఎంజియో పరీక్షలు, రూ.లక్ష విలువ గల స్టంట్‌లలో వైద్యసేవలు ఉచితంగా అందచేసేందుకు వరుణ్ కార్డియాక్ సెంటర్ వారు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని కష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు ప్రశంసించారు. మంగళవారం పాలప్రాజెక్టులోని తన కార్యాలయంలో కష్ణా మిల్క్ యునియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల అమెరికాలో తానా సభలకు హాజరై కష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు అందిస్తున్న ధర, ధర వ్యత్యాసం, పాడి రైతు పశు సంక్షేమ కార్యక్రమాలను వివరించగా, ఆ సభలకు హాజరైన వరుణ్ కార్డియాక్ సెంటర్ చైర్మన్ డాక్టర్ గుంటూరు వరుణ్ కష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, ట్రస్ట్ డైరెక్టర్స్ జి.పి మల్లికార్జునరావు, కోకా వెంకటేశ్వరరావు ,యమ్. విజయలక్ష్మి, జె.హరి రామ కోటిరెడ్డి, పి.రత్న ప్రసాద్, పి. లక్ష్మీ ప్రసాద్, బొమ్మారెడ్డి కష్ణారెడ్డి, సమితి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఆరుగురు అరెస్ట్

వెస్ట్ జోన్ ఎసిపి హనుమంతరావు వెల్లడి

మీడియా సమావేశంలో వెస్ట్ జోన్ ఎసిపి హనుమంతరావు, సిఐలు సలాం, సురేష్ రెడ్డి

ప్రజాశక్తి - భవానీపురం : అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారినుంచి సుమారు 6 కె.జి.ల గంజాయి, 70 గ్రాముల లిక్విడ్ గం జాయి స్వాధీనం చేసుకున్నట్లు పశ్చిమ జోన్ ఎ.సి.పి. డా. కె.హనుమంతరావు చెప్పారు. మంగళవారం భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్నీ పర్యవేక్షణలో గంజాయి, ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవానీపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అబ్దుల్ సలాం వారి సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎట్కిన్‌సన్ స్కూల్ రోడ్డు, కరెంటు ఆఫీస్ రోడ్డు, భవానీపురం అవుట్ ఏజెన్సీ వద్ద ఆరుగురు వ్యక్తులను సోమవారం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు ఆరు కేజీల గంజాయి, 70 లిక్విడ్ గంజాయి స్వీధీనం చేసుకుని అరెస్టు చేసి నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ సిఐ అబ్దుల్ సలాం, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వలి బాబా ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని హజ్రత్ బోద్ లేషా వలి బాబా 381 వ ఉరుసు మహో త్సవం మంగళవారం నాడు ఘనంగా నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం మొహరం నెల 7వ రోజు ఈ ఉరుసు మహో త్సవం నిర్వహించడం ఆనవా యితీ. ఈ ఉరుసు మహోత్సవంలో ముఖ్య అతిథిగా అనంతపురం నుండి రాష్ట్ర ముత్తవల్లిలా సంఘం అధ్యక్షులు షకీల్ షఫీ పాల్గొన్నారు. సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా చాదర్ మరియు పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గాజుల పంజా వద్ద పీర్ల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్లు న్యాయవాది

జోగి రమేష్ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - నందిగామ : మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యలను నందిగామ మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య ఖండించారు. నందిగామ పట్టణం లోని కాకాని నగర్ నందు మంగళ వారం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో మంత్రి జోగిరమేష్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై చేసినటువంటి నీచ, అసత్య దుర్భాషలను తీవ్రంగా ఖండించారు. కేవలం 12 కిలో మీటర్ల దూరానికి కూడా హెలిపాడ్‌లో వెళ్లిన ముఖ్యమంత్రిగా జగన్ రూ.12 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి చరిత్రహీనుడుగా నిలిచిపోయారని విమర్శించారు.

వరల్డ్ ఐవిఎఫ్‌డే సందర్భంగా

అక్కినేని ఉమెన్స్ ఆస్పత్రిలో ఉచిత ఒపి, కౌన్సెలింగ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వరల్డ్ ఐవిఎఫ్ డే సందర్భంగా అక్కినేని ఉమెన్ హాస్పటల్స్‌లో ఉచిత ఒపి, కౌన్సెలింగ్‌ను అందిస్తున్నట్లు ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ ధర్మజ దండ మూడి, ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ స్వర్ణరామినేని తెలిపారు. భారతీనగర్ నోవాటెల్ హోటల్ వద్ద గల అక్కినేని ఉమెన్స్ హాస్పటల్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కినేని ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా అనేక మందికి సంతానోత్పత్తి కలిగించి వారి కలను సహకారం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎఐస్‌సిలో ప్రపంచ స్థాయి ప్రమాణాలు అలాగే అత్యాధునిక పరికరాలతో తాము ఐవిఎఫ్ చికిత్స లో ముందున్నామని తెలిపారు.

మణిపూర్ సిఎం రాజీనామా చేయాలి

ప్రజా సంఘాల ధర్నాలో మాజీ మంత్రి వడ్డే డిమాండ్
కొనసాగుతున్న నిరసనలు

మాట్లాడుతున్న వి.హనుమంతరావు

ప్రజాశక్తి - విజయవాడ : మణిపూర్ ఘటనకు బాధ్యత వహించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో వరుసగా మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం విజయవాడలో లెనిన్ సెంటర్‌లో రైతు, మహిళ, విద్యార్థి, యువజన కార్మిక, వ్యవసాయ కార్మిక తదితరుల ప్రజాసంఘాల ఆధ్వర్యాన ధర్నా జరిగింది. ఈ ధర్నాలో వడ్డే మాట్లాడుతూ మణిపూర్ ఘటనలపై పార్లమెంట్లో చర్చ జరగకుండా చేయడం దుర్మార్గమన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకొనే వరకూ కేంద్ర ప్రభుత్వం మొద్దునిద్ర పోవడం దారుణమన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలపై దుండగులు అకత్యాలకు పాల్పడుతున్నప్పటికీ చోద్యం చూడడం సిగ్గు చేటన్నారు. మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తోం దన్నారు. మణిపూర్ ఘటనలకు బాధ్యత వహించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపాటి రవీంద్రనాథ్ మాట్లాడుతూ రెండున్నర నెలలుగా మణిపూర్ రావణకాష్టంగా మారినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నా యని విమర్శించారు. ఏపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ గుజరాత్‌లాను మణిపూర్‌ను మారుస్తున్నారని విమర్శించారు. రైతుసంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ మహిళలపై దాడులను ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలన్నారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లరావు అధ్యక్షతన జరిగిన ఈధర్నాలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు కె.శ్రీదేవి, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, పిఒడబ్ల్యు రాష్ట్ర నాయకులు పద్మ, ఎపి మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవాని, చైతన్య మహిళా సంఘం నాయకులు రాజేశ్వరి , కాంగ్రెస్ మహిళా నాయకురాలు సుంకర పద్మశ్రీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు వి.నాగరాణి, కోట కళ్యాణ్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘాల రాష్ట్ర నాయకులు పి.జమలయ్య, ఎం.వెంకట రెడ్డి, డి.హరినాథ్, పివి.ఆంజనేయులు, కాసాని గణేష్, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎ.కమల, పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : బిజెపి పాలకులు మణిపూర్‌లో సృష్టిస్తున్న నరమేధానికి నిరసనగా మంగళవారం గిరిపురం శిఖామణి సెంటరులోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో ఒపిడిఆర్, స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యాన సభ నిర్వహించారు. ఈ సభలో ఒపిడిఆర్ ప్రధాన కార్యదర్శి వి.హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలకులు కుట్రపూరితంగా ఓ పథకం ప్రకారం మణిపూర్‌లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడి దారులకు, బహుళజాతి కంపెనీలకు కట్టబెట్టేందుకు ఆ రాష్ట్రంలో హింసాకాండకు తెరలేపిందన్నారు. స్త్రీ విముక్తి సంఘటన అధ్యక్షులు సి.విజయ మాట్లాడుతున్న మణిపూర్ ఘటనలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జన సాహితి రాష్ట్ర అధ్యక్షులు దివి కుమార్, స్త్రీ విముక్త సంఘటన రాష్ట్ర కార్యదర్శి బి.అరుణ మాట్లాడారు. అనంతరం మణిపూర్ బాధితులకు మద్దతుగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

ఎడ్యుకేషన్ : మణిపూర్‌లో మతం పేరిట మైనారిటీలపై జరుగుతున్న దాడులు నిలువరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. అని వెంటనే మణిపూర్ అల్లర్లు ఆపాలని, సభ్య సమాజం తలదించుకునేలా మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు అన్నారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో నగరంలోని ధర్నా చౌక్ వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్, యూ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ .సుందరయ్య మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యంగా మన రాజ్యాంగంలో పేర్కొన్నాం. కానీ ప్రస్తుత పాలకవర్గాల చర్యలు లౌకిక విధానానికి తిలోదకాలు ఇచ్చే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నెలల నుండి ఇంత ఘోరాలు జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటాన్ని తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస రావు ఏ సుందరయ్య జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, కే .భగీరథి జి.కొండూరు మండల అధ్యక్షులు ఏ.భరత్, ఎం.జోగిరాజు పాల్గొన్నారు

ధర్నా చౌక్ వద్ద...

తిరువూరు : మణిపూర్‌లో జరిగిన హింసా సంఘటనలను ఖండిస్తూ తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు. మంగళవారం కోర్టు విధులు బహిష్కరించి కోర్టు బయట నిరసన తెలిపారు. ఈకార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్దనరావు, కార్యదర్శి అంకి రెడ్డి అంజనరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : మణిపూర్‌లో జరిగిన అమానుష ఘటనను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలని బిఎస్పి రాష్ట్ర నాయకులు, నియోజకవర్గం ఇంచార్జ్ కె.ప్రభుదాస్ అన్నారు. 80 రోజులుగా మణిపూర్‌లో జరుగుతున్న దారుణ హింసాకాండను మంగళవారం పత్రిక ముఖంగా ఆయన స్పందించారు.

తిరువూరులో...

టౌన్ ప్లానింగ్‌లో ఇష్టారాజ్యం!

- మామూళ్ల మత్తులో అధికారులు
- రాజకీయ సిఫార్సులంటూ బుకాయింపు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

మచిలీపట్నం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక (టౌన ప్లానింగ్) లో విభాగం ఇష్టారాజ్యంగా మారిందన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయని నగర ప్రజలు వాపోతున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా అందకుండా పక్కపక్కనే నిర్మాణాలు, ఎక్కడ చూసినా బహుళ అంతస్తుల భవనాలు, 90 శాతం కట్టడాలు నిబంధనలకు విరుద్ధంగానే నగరంలో సాగుతున్న తంతు అంటూ నగర వాసులు విరుచుకుపడుతున్నారు. మునిసిపల్ స్థాయి నుంచి మచిలీపట్నం నగరపాలక సంస్థగా మారే క్రమంలోనే పెద్ద పెద్ద బిల్డింగ్‌లు వెలుస్తూ వచ్చాయి. చివరికి మురుగు కాలువలను సైతం వదలకుండా నిర్మిస్తూ వచ్చారంటే టౌన్ ప్లానింగ్ అధికారుల వత్తాసు ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. నగరంలో భవనాలకు పార్కింగ్ కూడా లేకుండా నిర్మించడం, ఇక కాలువల్లో మురుగునీరు వెళ్లక, నడిచివెళ్లే దారి కూడా లేని దుస్థితిలో వందల సంఖ్యలో సందులున్నాయంటే ఆ పాపమంతా టౌనప్లానింగ్ అధికారులదేనని చెప్పాలి.

నివాసాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లు

నివాస ప్రాంతాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లతో కూడిన భవనాలు నిర్మించరాదు. ఇది నిబంధలనకు పూర్తిగా విరుద్ధం. నగరంలో అది సాధారణ విషయంగా మారిపోయింది. నగరంలోని ప్రధాన రహదారులు మినహా అన్ని ప్రాంతాలు రెసిడెన్షియల్ ఏరియాలోకే వస్తాయి. ప్రతి భవనమూ కమర్షియల్‌గానే నిర్మిస్తున్నారు. భవనాలు నిబంధనలకు విరుద్ధంగా కడుతుంటే దానికి ఓ ప్రజాప్రతినిధి పేరు చెప్తారట. నగరంలోని కెన్నెడీ రోడ్డులో పాత భవంతిని కూల్చి ఆ స్థానంలో ఓ భారీ భవంతి, అందులో కింది భాగంలో దుకాణాలు ప్రత్యేకంగా నిర్మించనున్నారని తెలుస్తుంది. ఆ బిల్డింగ్‌కు సమీపంలోని భవంతులలో ముందు భాగాలలో దుకాణాలు నిర్మించారు. వీటి నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగానే ముడుపులు ముట్టాయనే ఆరోపణలున్నాయి. ఇలా నగరంలోని అన్ని నివాస ప్రాంతాల్లోనూ కమర్షియల్‌గా కట్టడాలు నిర్మిస్తున్నారు. సెట్‌బ్యాక్స్‌ల నుంచి ఎలాంటి నిబంధనలు లేవంటూ అధికారులు ఒక్కో భవనానికి రూ. లక్షల్లో పుచ్చుకుని చూసీచూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు అంటున్నారు.

అనుమతులు రాకముందే నిర్మాణాలు

నగరంలోని వైసీపీ డివిజన్ నాయకులు అనుమతి లేకుండానే భవన నిర్మాణాలు చేసి అమ్ముకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అలాగని టిడిపి డివిజన్ నాయకులు మేము తక్కువేంకాదంటూ తమ వాటా తీసుకుని నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. తెర వెనుక వైసీపీ, టిడిపి నాయకుల ములాఖాత్ సాగుతుందని, బయటకు మాత్రం రెండు పార్టీలు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ప్రచారం సాగుతోంది. సచివాలయాల్లో పనిచేసే ప్లానింగ్ సెక్రటరీలను కూడా ఆ అవినీతి మత్తులో దింపారంటే అధికారులు ఎంత ఘటికులో అర్థమవుతుంది. చివరికి రెండు పార్టీల డివిజన్ నాయకులకు సంధానకర్తలుగా ప్లానింగ్ సెక్రటరీలు వ్యవహరిస్తున్నారు. అదనపు అంతస్తుల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ప్రధాన రోడ్డులో పాత భవంతి స్థానంలో అదనపు అంతస్తుల నిర్మాణం విషయంలో అధికారులకు భారీగా ముడుపులు ముట్టినట్లు సమాచారం. భారీ భవనాలలో ఎలాంటి సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. నగరంలోని ఓ భవంతికి 14 శాతం బెటర్‌మెంట్ చార్జెస్ చెల్లించకుండా ఓ నాయకుడు చక్రం తిప్పి అధికారులకు రూ. లక్షల్లో కట్టబెట్టారని తెలుస్తుంది. ఇవన్నీ ముడుపుల బాగోతాలే. లంచావతారం ఎత్తిన అధికారులు ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అధికార పార్టీ రాజకీయ నాయకుల సిఫార్సులంటూ బుకాయిస్తారని తెలుస్తోంది. ఉన్నతాధికారులు అనధికార కట్టడాలపై చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

సమగ్ర ఓటరు జాబితాకు చర్యలు

ప్రజాశక్తి-పెదపారుపూడి: తప్పుల్లేని సమగ్ర ఓటర్ లిస్ట్ కోసం బిఎల్వోలు పనిచేయాలని బిఎల్ఓ ల సూపర్వైజర్ ఎస్ఎస్‌సి వెంకట్ అన్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 30 పోలింగ్ కేంద్రాలలో ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్ట్ ఆధారంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. 18 సంవత్సరములు నిండిన వారు ఓటు హక్కు పొందేందుకు అర్హులని అన్నారు. పేరు మార్పు, డోర్ నెంబర్ మార్పు చిన్న చిన్న తప్పులు ఉన్న ఎడల సరి చేసుకోవచ్చని ఆయన సూచించారు. చనిపోయిన వారిని ఓటర్ లిస్టు నుంచి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 21న ప్రారంభమై వచ్చేనెల 25వ వరకు జరుగుతుందని అన్నారు. అనంతరం అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ లిస్టు పై అవగాహన కొరకు సమావేశం ఏర్పాటు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రోత్సాహం

ఉయ్యూరులో ఇటలీ ప్రతినిధుల పర్యటన

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఎవర్నెస్ ఆఫ్ న్యూట్రిషన్ కార్యక్రమంలో భాగంగా ఇటలీకి చెందిన ప్రతినిధి బందం కష్ణా జిల్లా ఉయ్యూరు పట్టణంలో సోమవారం విస్తతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఉయ్యూరు పట్టణంలోని సుందరమ్మపేట టు సెంటర్ ను సందర్శించారు అక్కడ గర్భవతులు బాలింతలు చిన్నారుల తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు ఇటలీ బందం ప్రతినిధులు, ఆంటోనీయో లిరెంజో మాట్లాడారు. చిన్నారులు తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరి శుభ్రతల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు ప్రతి ఒక్కరు సురక్షిత త్రాగునీటిని మాత్రమే సేవించడం ద్వారా అంటువ్యాధుల నివారణకు దోహదపడుతుందన్నారు. ముందుగా పోషకాహారం ఆరోగ్య భద్రతపై డెమో ఇచ్చారు. మురళీకష్ణ కమిటీ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ పర్యటన నిర్వహిస్తూ ఉయ్యూరు మండల పరిధిలోని ఐదు అంగన్వాడి కేంద్రాలను మౌలిక వసతులతో పునః నిర్మాణం చేసేందుకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు దీనిలో భాగంగా ఉయ్యూరు పట్టణంలో సుందరంపేట టు సెంటర్ కాపుల రామాలయం సెంటర్ తోపాటు మండలంలోని గండిగుంట గ్రామంలో ఒకటి మూడు సెంటర్లు కాటూరు నెంబర్ వన్ సెంటర్ లను అభివద్ధిపరిచేందుకు ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి సుమారు 8 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు నిధులు వెచ్చిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. కాగా ఇటలీ దేశస్తులు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు ప్రతినిధులు వెంకట్, నలిని, గ్రేస్ కోరారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ బూరెల రమణ, ఏడో వార్డు కౌన్సిలర్ వడుపు నాగమణి తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు కళ్యాణి వర్మ బేబీ సరోజిని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ సచివాలయ ఎంఎస్ కె లు వెల్నెస్ సెంటర్ ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

మంత్రి జోగి వ్యాఖ్యలపై నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై మంత్రి జోగి రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం టిడిపి నాయకులు అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో జోగి రమేష్ ఫొటోలను దహనం చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వర మాట్లాడుతూ మంత్రి జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దేశంలోనే నెంబర్ వన్ అవినీతిపరుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భజన చేస్తున్నందుకు సిగ్గుపడాలన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత జోగి రమేష్‌కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల రాజ మోహన్‌రావు, బచ్చు రఘునాథ్, దాసినేని శ్రీనివాసరావు బర్మా శ్రీనివాసరావు, ఎలవర్తి చిన్న, పైడిపాముల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు: చంద్రబాబునాయుడు, లోకేశ్, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని టీడీపీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు విమర్శించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి మెప్పు కోసం ఇష్టమొచ్చినట్టు నోరుపారేసుకోవడం సిగ్గుచేటన్నారు.

కెవికె సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రాన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం గుంటూరు సహపరిశోధన సంచాలకులు డా జియంవి ప్రసాద్‌రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కె.వి.కె. శాస్త్రవేత్తలు ఇతర సిబ్బందితో సంస్థలో జరుగుతున్న పలు కార్యక్రమాలు మరియు అభివద్ధి పనుల గురించి చర్చించారు. అనంతరం పుట్టగొడుగుల పెంపకం, కోళ్ళ పెంపకం, కూరగాయల నారు పెంపకం, భూసార పరీక్ష మరియు జీవ నియంత్రణ ప్రయోగశాలలను సందర్శించారు. తదుపరి అంగన్వాడీ సిబ్బందికి కూరగాయల విత్తనాల కిట్లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డా.పి.శ్రీలత పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్లో మంగళవారం తెలుగు సబ్జెక్టు కాంప్లెక్స్ శిక్షణ తరగతులు నిర్వహించారు. మొవ్వ, పామర్రు, గూడూరు మండలాలకు చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్స్, మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేసే తెలుగు టీచర్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలుగు సబ్జెక్టులో విద్యా బోధన చేయాల్సిన విధానంపై రీసెర్చ్ పర్సన్.గా నున్న నిడుమోలు జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు ఏ.పోతురాజు వివరించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాయికుమార్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ తరగతులకు మూడు మండలాల నుంచి 50 మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల పోలీసు స్టేషన్ పరిధి తాడేపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసుకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై మంగళవారం ఆకస్మిక దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కుడిపూడి శ్రీనివాసు మాట్లాడుతూ ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి రూ.3,360 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లి ఎస్ఐ బాబుకి రాబడిన సమాచారం ప్రకారం నాగేశ్వరరావుపేట శివారు గార్లగుంట గ్రామంలో నలుగురు యువకులు గంజాయి కలిగి ఉన్నారని తెలుసుకుని దాడులు నిర్వహించారు. నలుగురు యువకులను అదుపులోకి తీసుకొని నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని రిమాండ్ నిమిత్తం బంటుమిల్లి కోర్ట్‌లో హాజరుపరచి సబ్ జైల్‌కు తరలించారు. గంజాయి అమ్మిన, వినియోగించినా ఎంతటివారైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పెడన సిఐ వీరయ్యగౌడ్ హెచ్చరించారు.

మచిలీపట్నం అభివృద్ధిలో కైకాల పాత్ర మరువలేనిది : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం పార్లమెంట్ పరిది అభివృద్ధిలో కైకాల సత్యనారాయణ పాత్ర మరువలేనిదని పలువురు టిడిపి నాయకులు కొనియాడారు. మచిలీపట్టణం మాజీ పార్లమెంట్ సభ్యులు కైకాల సత్యనారాయణ 88 జయంతి వేడుకలు మంగళవారం మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మెన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పంచపర్వాల కాశీవిశ్వనాధం ,జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ మాట్లాడుతూ సత్యనారాయణ 1996లో మాచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైయ్యారని, అప్పటి నియోజకవర్గ శాసన సభ్యులు అంబటి బ్రాహ్మణయ్య నేతత్వంలో ఎంపీ నిధులు ఇచ్చి మచిలీపట్నం అభివద్ధిలో తనదైన ముద్ర వేశారని ,ఇప్పటికి అయన చేసిన పనులు శిలాఫలకాలు మచిలీపట్నంలో ఉన్నాయని గుర్తు చేశారు. అదేవిధంగా ఒక్క మచిలీపట్నమే కాకుండా ఆయన పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో తన ఎంపీ నిధులతో అభివద్ధి చేసారన్నారు. రాజకీయ నాయకుడు గానే కాకుండా సినీప్రస్థానంలో కూడా దాదాపుగా 750 సినిమాల్లో వివిధ రకాల పాత్రలను పోషించి తెలుగువారి హదయాలను మెప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ టీడీపీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, జిల్లా రైతు విభాగ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్ ,జిల్లా విశ్వ బ్రాహ్మణా కన్వినర్ శివకోటి రాజేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి చిల్లిముంత ప్రవీణ్, జిల్లా మహిళా కార్యదర్శి లతీఫున్నీస్, మచిలీపట్టణం గవర్మెంట్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్ అబ్దుల్ అజీమ్, లంకె హరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ పార్లమెంట్ సభ్యుడు, సీనినటుడు కైకాల సత్యనారాయణ పలు సంఘల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళా మందిరంలో ప్రభాకర నాట్యమండలి,కాపు సేవా సమితి, స్పందన, కృష్ణా ఆర్ట్స్, చార్లీచాప్లిన్ కామెడీ క్లబ్‌ల ఆధ్వర్యంలో కైకాల జయంతి వేడుకలు సందర్భంగా కైకాల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కైకాల కాంస్య విగ్రహం ఏర్పాటు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

'ముంచిన' వానలు

మండలాలకు రాకపోకలు కూడా నిలిచిపోయాయి. నందిగామ మండలం దాములూరు – వీరులపాడు మండలం పల్లంపల్లి గ్రామాల మధ్య ఉన కాజ్‌వేపై వైరా నది, కట్టలేరు వాగులు ఉధతంగా ప్రవహిస్తున్నాయి. నందిగామ తహశీల్దారు నరసింహారావు ఆదేశాలతో గ్రామ రెవెన్యూ సిబ్బంది అక్కడ కంప వేసి కాపలా ఉంచారు. రెండు గ్రామాల మధ్య రాకపోకలు మూడు రోజులపాటు నిలిపివేసినట్లు ఎస్ఐ మహా లక్ష్మడు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, గేదెల కాపరులు కూడలి వైపు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిసున్నారు. వైరా కట్టలేరు పరివాహ గ్రామాలైన కొణతాలపల్లి, వెల్లంకి, నందలూరు, తాటిగుమ్మి, దొడ్డదేవరపాడు, గూడెం మాధవరం చెన్నారావు పాలెం రంగాపురం ఏనుగు గడ్డ వాగు ఉధృతి కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. నందిగామ తహశీల్దార్ కార్యాలయం తడిసి ముద్దయినది. డబ్బాలతో పైకప్పు నుంచి పడుతున్న నీరుని రెవెన్యూ సిబ్బంది బయటకు పోస్తున్నారు. పైకప్పు కురుస్తుండటంతో తాత్కాలికంగా పట్టాలు కప్పారు. ఈ కార్యాలయానికి రూ.14 లక్షలతో ఇటీవలే మరమ్మతులు చేయించారు. పట్టణంలోని డివిఆర్ కాలనీ, ఉమా కాలనీ, పాత బస్టాండ్ సెంటర్, కుమ్మరి బజార్, అశోక్ నగర్, 16వ వార్డు దుర్గానగర్, రైతుపేట డౌన్ పాత, కొత్త హరిజనవాడలు, ముక్కపాటి నగర్ తదితర ప్రాంతాల్లోకి నీరు చేరింది. కంచికచర్లలో రోడ్లు జలమయమయ్యాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వైరా, కట్టలేరు, మునేరు వరద ప్రవాహం ఉధృతంగా ఉంది. కీసర బ్రిడ్జి వద్ద మునేరు వరద ప్రవాహం మంగళవారం 14 వేల క్యూసెక్కులుగా ఉందని సిడబ్ల్యుసి అధికారులు వెల్లడించారు. పరిటాల, కంచికచర్ల, పేరకలపాడు చెరువులకు నీరు చేరింది. పొలాల్లో నీరు ప్రవహిస్తోంది. ఏనుగు గడ్డ వాగు, లక్ష్మయ్య వాగు, తోళ్ళ నాగులకు వరద నీరు చేరింది. లక్ష్మయ్య వాగు ఉధృతితో చెవిటికల్లు వద్ద రోడ్డుపై, కునికినపాడు వెళ్ళే అడ్డ డొంకపై నాలుగు అడుగులు మేర నీరు ప్రవహిస్తోంది. దీంతో కంచికచర్ల – చెవిటికల్లుకు ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రాత్రికి వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మూడేళ్ళ క్రితం ఈ వాగు ప్రవాహంలో ఓ చిన్నారి గల్లంతై మరణించిన సంగతి తెలిసిందే. జి.కొండూరు మండలం హెచ్ ముత్యాలంపాడు వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన కోసం ఏర్పాటుచేసిన చప్టాపై వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎసిపి రమేష్, సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ ధర్మరాజు ముత్యాలంపాడు వద్ద వాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎసిపి రమేష్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. మైలవరంలోని దేవునిచెరువు, చంద్రబాబు నగర్లలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

15 వేల ఎకరాల్లో నష్టం

నారుమళ్లు, నాట్లు వేసిన పొలాలు, మరికొన్ని ప్రాంతాల్లో వెద పద్దతిలో సాగవుతున్న పొలాలు ముంపుకు గురయ్యాయి.

కృష్ణాజిల్లాలో 655 మిమీ వర్షపాతం నమోదు

కృష్ణాజిల్లాలో సోమవారం ఉదయం 8.30 నుంచి మంగళవారం 8.30 గంటల వరకు (గడిచిన 24 గంటల్లో) 655 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సగటు 26.2 మిల్లీమీటర్లుగా ఉంది. అత్యధికంగా గన్నవరంలో 52.6, అత్యల్పంగా నాగాయలంకలో 11.8 మిమీ నమోదైంది. బంటుమిల్లిలో 49.7, ఉంగుటూరులో 44.2, నందివాడలో 38.6, గుడివాడలో 34.8, గూడూరులో 32, పెదపారుపూడిలో 31.2, పెనమలూరులో 30.6, బాపులపాడులో 28.8, పామర్రులో 28.8, మచిలీపట్నంలో 26.2, కంకిపాడులో 26, మొవ్వలో 23.4, కృత్తివెన్నులో 18.2, పమిడిముక్కలలో 17.8, తోట్లవల్లూరులో 17, ఘంటసాలలో 15.8, కోడూరులో 15.4, మోపిదేవిలో 15. అవనిగడ్డలో 14.2, ఉయ్యూరులో 11.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

బ్యారేజికి వరద

ఎప్పటికప్పుడు దిగువకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో 57.59 మిమీ వర్షపాతం నమోదు

అత్యధికంగా ఎ.కొండూరులో 175.4, అత్యల్పంగా రెడ్డిగూడెంలో 18.4

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ఉదయం నాటికి అందిన సమాచారం ఆధారంగా జిల్లావ్యాప్తంగా సగటున 57.59 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 20 మండలాల పరిధిలో 1151.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అత్యధిక వర్షపాతం ఎ.కొండూరు మండలంలో 175.4 మిమీ నమోదుకాగా, అత్యల్పంగా రెడ్డిగూడెంలో 18.4 మిమీ వర్షపాతం నమోదైంది. ఆయా మండలాల్లో కురిసిన వర్షాపాతం ఇలా ఉంది. విసన్నపేటలో 84.2 మిమీ, మైలవరంలో 80, వత్సవాయిలో 77.6, తిరువూరులో 70.6, పెనుగంచిప్రోలులో 65.8, ఇబ్రహీంపట్నంలో 52.4, విజయవాడ రూరల్‌లో 49.4, వీరులపాడులో 49.2, కంచికచర్లలో 48.4, విజయవాడ తూర్పులో 47.6, విజయవాడ సెంట్రల్‌లో 46.8, విజయవాడ పశ్చిమలో 46.8, గంపలగూడెంలో 46.2, జగ్గయ్యపేటలో 43.6, జి.కొండూరులో 42.6, నందిగామలో 37.8, చందర్లపాడులో 22.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు కలెక్టర్ కార్యాలయం తెలిపింది.

కొండచరియలు విరిగిపడి నాలుగిళ్లు ధ్వంసం

స్థానికులు పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారని, గత సంవత్సరం కూడా భారీగా కొండచరియలు విరిగిపడి ఇదే ప్రాంతంలో ప్రమాదం సంభవించిందని గుర్తుచేశారు. ప్రభుత్వ శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవడంలో, ప్రమాదాలు నివారించడంలో విఫలమయ్యాయన్నారు. ఎన్నో దశాబ్దాల నుండి ఈ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని ప్రజలు నివసిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ శాఖలు, నగరపాలక సంస్థ సర్వే చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొండ చరియలు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ముందుగానే ఆ భాగాలను తొలగించాలని, అవసరమైన దగ్గర రక్షణ గోడలు నిర్మించాలని, దెబ్బతిన్న ఇళ్ల నిర్మాణానికి, పక్కా గహ నిర్మాణాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, దెబ్బతిన్న ఇళ్ళల్లో సామాగ్రిని పూర్తిగా కోల్పోయినందున ప్రభుత్వం తగు సహాయం చేయాలని కోరారు. కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు పట్టాలు ఇవ్వాలని, రిజిస్ట్రేషన్లు చేయాలని, గహ నిర్మాణ పథకాలు మంజూరు చేయాలని, తక్షణమే కొండ రాళ్ళను తొలగించాలని, బలహీనంగా ఉన్న కొండ చరియలను గుర్తించి వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కాజా సరోజ, వై.సుబ్బారావు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

27న నిధి ఆప్కే నికత్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడలోని ఉద్యోగుల భవిష్య నిధి జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన భవిష్య నిధి పరిధిలోకి వచ్చే యజమానులు, ఉద్యోగులు, పింఛనుదారుల, ఇతర వాటా దార్లు, లబ్ధిదార్లతో నిధి ఆప్కే నికత్ (ప్రావిడెంట్ ఫండ్ మీ ముంగిట) కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ ఎస్. శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా భవిష్యనిధి పథకాలు, సేవలపై వాటాదార్లకు పూర్తి అవగాహనా కల్పించేందుకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఈనెల 27వ తేదీన ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్లలో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. యజమానులు, ఉద్యోగులు, పింఛనుదారులు తప్పని సరిగా హాజరై తమ సమస్యలను అధికారుల దష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ఐడిఎ ఐలా సొసైటీ సర్వీస్ భవనంలో, కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని ఎన్‌సిఎఫ్ అండ్ విడిఎస్ ఐటిఐ కళాశాలలో ఈ సమావేశాలు జరుగుతాయని తెలిపారు.

పిహెచ్‌సిలకు షోకాజ్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు ఏర్పాటు చేసి మిగిలిన నిధులను ఖర్చు చేయాలని సూచించారు.

మహారాజశ్రీ తెనాలి XIth అడిషనల్ డిస్ట్రిక్ట్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

MVOP No. 20/2022

బిట్వీన్
Nakka Saraswathi .... Petitioner
ఎదిరి
Badugu Venkateswara Rao & others
... Respondents

To,
R3 : Shaik Ismail (Driver of Lorry No. AP16 T 5009) S/o Basha, Door No. 13-122, Tadigadapa Donka Road, Yanamala kuduru, Penamaluru, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 18-8-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 18-8-2023

షేక్ కాలేషా,
పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి.
సెల్ : **9949448699**

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

E.A 248/2022
in
E.P No.335/2015
in
O.S.No.817/2004

జరీనా బేగమ్ ...క్లెయిమ్ పిటీషనర్
మరియు
మెసర్స్ మార్గదర్శి చిట్ ఫండ్ ప్రై లిమిటెడ్ మరియు నలుగురు ...రెస్పాండెంట్స్

పైన తెలిపిన కేసులో 2 నుండి 5 రెస్పాండెంట్స్ అయిన (1) షేక్ బాలాజీ తండ్రి షేక్ సయ్యద్, డో.నెం.9-42-109, మదీనా మహల్, కె.టి.రోడ్, కొత్తపేట, విజయవాడ (2) మహాదాసు శ్రీనివాసరావు తండ్రి రామారావు, డో.నం.3-1-124, రామరాజ్య నగర్, విజయవాడ (3) బావిశెట్టి శివయ్య తండ్రి యల్లయ్య, డో.నెం.3-1-214/ఎ, మహాదాసు రామారావు వీధి, రామరాజ్య నగర్, విజయవాడ మరియు (4)మెహమ్మద్ షరీఫ్ తండ్రి షేక్ నూర్ అహమ్మద్, డో.నెం.76-16-27/5బి, ఏకలవ్య నగర్, భవానీపురం, విజయవాడ గార్ల యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు కేసును ది.4-08-2023వ తేదీన వాయిదా వేసియున్నారు.

కావున పైన పేర్కొన్న నలుగురు రెస్పాండెంట్స్ సదరు తేదీన, సదరు కోర్టులో ఉదయం 10-30 గంటలకు హాజరై వారు తెలుపుకొనునది ఏమైనా ఉన్న యెడల తెలుపుకోగలరు. వారు అలా హాజరు కాని యెడల పై కేసులో వారు తెలుపుకొనునది ఏమియు లేదని భావించి, వారి యొక్క పరోక్షంలో కోర్టు వారు కేసును తీర్మానించగలరు.

వాయిదా తేదీ:4-08-2023
కోర్టు వారి ఆదేశంలో ఇవ్వబడిన ప్రకటన

ఇట్లు
ఆలూరి సుధాకరరావు,
అడ్వకేట్, విజయవాడ,
సెల్:9392133535

ప్రకటన

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కానూరు, విజయవాడ.

ఫస్ట్ అప్పీలు నెం. 127/2023

బిట్వీన్
నెచూర్యుల్స్ బ్రాంచి మేనేజర్,
యస్.ఆర్.ప్లాజా, విశాఖపట్నం. ... అప్పిలెంట్
మరియు
అచ్యుత స్వర్ణలక్ష్మి అండ్ అనదర్ ... రెస్పాండెంట్స్

ప్రతివాది నెం. 2 : నెచూర్యుల్స్ ఇండియా నెం.1 ఫ్యామిలీ సెలూన్ అండ్ స్పా మేనేజింగ్ డైరెక్టర్, ద్వారా డోర్ నెం. 40-5-4, లాస్య టవర్స్, రెండవ ఫ్లోర్, డి.వి.మేనర్ హోటల్ దగ్గర, టిక్కిల్‌రోడ్డు, విజయవాడ-10. **(ఆర్-2)**

మీరు పైన తెలిపిన ఫస్ట్ అప్పీలు నెం. 127/2023లో రెండవ రెస్పాండెంట్ అయివున్నారు. మీకు కోర్టువారు అనగా స్టేట్ కమీషన్ ద్వారా సమన్లు / నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పైన తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ వారి యొక్క ఉత్తర్వుల ప్రకారం మీరు 22- ఆగస్టు 2023 తేదీన ఉదయం 10-30 గం.లకు సదరు కమిషన్ ఎదుట హాజరు కావలెను. లేనియెడల సదరు విషయమై మీకు పరోక్షంగా విచారించి తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

శ్రీ కమీషన్ వారి ఉత్తర్వు ప్రకారం

వాయిదాతేది : 22-8-2023

శ్రీ సిహెచ్.వెంకయ్య,
అడ్వకేట్, విజయవాడ.
సెల్ : **7981748106**

వేలం ప్రకటన

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.15/2018 in O.S.No.199/2007

Between:
నక్కా ఏడుకొండలు S/o. కోటేశ్వరరావు, హిందూ, 57 సం॥లు, ఆటోడ్రైవర్, రామరాజ్యనగర్, కబేళారోడ్డు, విజయవాడ ...Decree Holder
And
దుంపల దుర్గ @ దుర్గమ్మ W/o మంగయ్య, హిందూ, 47 సం॥లు, Husband Protection R/o రాజీవ్ కాలని, బుద్ధవరం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. ....Judgment Debtor

వేలం తేది:3-08-2023

పై నంబరు దావా పెండింగు గా వున్నప్పుడు I.A No:774/2007 నంబరు అటాచ్‌మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ పిటీషన్ క్రింద JDR తాలూకూ ఈ క్రింద షెడ్యూలు ఆస్థిని ది.31-07-2007 కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ చే జప్తు కాబడి సదరు అటాచ్‌మెంట్ పై కోర్టు వారిచే ది.6-11-2007న Made absolute కాబడి పై డిక్రి బాకి క్రింద JDR తాలూకు క్రింద పేర్కొన్న వేలం కావలసియున్న స్థిరాస్థి వివరము

షెడ్యూలు

కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్, గన్నవరం S.R.O. వారి యిలాకా గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామములో R.S.No.254/2 లోని AC 1-17 సెంట్లులలో తూర్పువైపున గల AC 0-39 సెంట్లు Wet Land కు హద్దులు.
తూర్పు: Drainage Channel
దక్షిణం: Unguturu Canal
West: కలవకొల్లు వెంకటేశ్వరమ్మ తాలూకు AC 0-39 సెంట్లు ఇదే R.S.Noలో
North: నక్కా కోటేశ్వర రావు.

పై హద్దుల మధ్యస్థమయిన AC 0-39 సెంట్లు Wet Land. E.P షెడ్యూలు AC 0-39 సెంట్లు తూర్పువైపున గల భూమి E.C లో డాక్యుమెంట్ ఎంట్రీ ప్రకారం ఎలాంటి అన్యాక్రాంతములు చేసియుండలేదు. కావున వేలమునకు ఆక్షేపణలు ఏమియులేవు.
D.H.R విలువ: 50,000/-
Field Assistant విలువ: 97,500/-

కావున పైన పేర్కొన్న JDR తాలూకు E.P షెడ్యూలు ఆస్థిని ఎవరైనా పాడుకొనదలచిన ది.03-08-2023వ తేదిన ఉ.10-30 ని॥లకు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై సదరు E.P లో కోర్టు వారి నియమ నిబంధనలకు లోబడి, సదరు పై కోర్టు వారు నిర్వహించు వేలములో పాల్గొని పాటపాడు కొనవచ్చును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులనుసరించి)

గన్నవరం,
20-07-2023

D.BADARINADH,
Advocate,
Gannavaram,
Krishna Dt-521101,
A.P, Cell:9440778676.

చర్చనీయాంశంగా రక్షణనిధిపై కరపత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని, దాని ప్రకారం కస్తూరిబాయి మార్చిలోనే వైదొలగాల్సి ఉందని, కానీ ఇప్పటికీ ఆమె కొనసాగుతున్నారని కొంతమంది కౌన్సిలర్లు తెలిపారు. ఒప్పందం అమలు చేయాలని ఎంఎల్ఎ గట్టిగా చెప్పటంతో ఆయనపై కరపత్రాలు ముద్రించి లేనిపైన ఆరోపణతో ప్రచారం చేస్తున్నారని అంటున్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT NANDIGAMA

I.A.No. 376/2018 in O.S.No. 101/2017

Between:
Bhanavath Sriramulu Naik ... Petitioner/ plaintiff
And
Bhanavath Sri Somla Naik and others
.... Respondents / Defendants.

R33: NUNNAVATH KASTURI, W/o. Venkatram Naik, R/o Near SBI ATM, RayanapaduVillage, Vijayawada Rural Mandal, NTR Dist- 521241.
R34: BHANAVATH ENKATRAM, S/o. Late Bhana vath Somla Naik, R/o. D. No:103, Backside of SBI ATM, Rayanapadu Village & post, Vijayawada Rural - 521241.
R35: HAMSAVATH SANDHYA, W/o. Bhoja Naik, R/o.D.No. 3-47, Kesarapalli Village & post, Gannavaram mandal, Krishna Dist.
R36: MEGHAVATH BALAMMA W/o. Samba Naik, R/o. Backside of SBI ATM, Rayanapadu Village & post, Vijayawada Rural - 521241.
R37: KORRA SUNITHA, W/o. Rama Rao, R/o. Quarter No.540B, Railway Loco Colony, Vijayawada-520001.

పై నెంబరు పిటీషన్/దావాలోని రెస్పాండెంట్స్ నెం.33,34, 35,36 మరియు 37కు నోటీసులు నిమిత్తము వాయిదా ది.01-08-2023వ తేదీ అయివున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం.10:30ని.లకు పైన తెలిపిన కోర్టులో మీరు స్వయముగా కానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనిచో మీ పరోక్షముగా తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియ జేయటమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///

వాయిదా తేది: 01-08-2023

కందుల శ్రీనివాసరావు, న్యాయవాది
విజయవాడ, సెల్: 9848165354

వేలం ప్రకటన

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.16/2018 in O.S.No.211/2007

Between:
నక్కా రామారావు S/o. కోటేశ్వరరావు, హిందూ, 45 సం॥లు, డ్వాక్రా ఎంప్లాయ్, రామరాజ్యనగర్, కబేళారోడ్డు, విజయవాడ-12 ...Decree Holder
And
దుంపల దుర్గ @ దుర్గమ్మ W/o మంగయ్య, హిందూ, 47 సం॥లు, Husband Protection R/o రాజీవ్ కాలని, బుద్ధవరం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. ....Judgment Debtor

వేలం తేది:3-08-2023

పై నంబరు దావాలో పాస్ కాబడిన డిక్రి బాకిని రాబట్టుకొనుటకై DHR పై నంబరు E.P ను JDR పై దాఖలు చేసి JDR తాలూకూ ఈ క్రింద పేర్కొన్న షెడ్యూలు స్థిరాస్థిని పై కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ చే ది.02-12-2018న జప్తు కాబడి సదరు అటాచ్‌మెంట్ పై కోర్టు వారిచే ది.10-12-2018న Made absolute కాబడి పై డిక్రి బాకి క్రింద JDR తాలూకు క్రింద పేర్కొన్న వేలం కావలసియున్న స్థిరాస్థి వివరము

షెడ్యూలు

విజయవాడ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు, గన్నవరం S.R.O. వారి యిలాకా గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామములో R.S.No.254/2 లోని AC 1-17 సెంట్లు మాగాణి భూమిలో తూర్పువైపున గల AC 0-39 సెంట్లు Wet Land కు హద్దులు.
తూర్పు: Drainage Channel
దక్షిణం: Unguturu Canal
West: కలవకొల్లు వెంకటేశ్వరమ్మ తాలూకు AC 0-39 సెంట్లు ఇదే R.S.Noలో
North: నక్కా కోటేశ్వర రావు.

పై హద్దుల మధ్య AC 0-39 సెంట్లు మగాణి భూమి
D.H.R విలువ: 5,00,000/-
Field Assistant విలువ: 9,00,000/-

E.P షెడ్యూలు ఆస్థివున్న గన్నవరం సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసు నుండి ది.1-1-2007 నుండి ది.20-1-2019 వరకు E.C తీసుకొనగా సదరు ఆస్థిపై ఎలాంటి అన్యాక్రాంతములు లేవని Nil E.C వచ్చినది.కావున వేలమునకు ఆక్షేపణలు ఏమియు లేవు. కావున పైన పేర్కొన్న JDR తాలూకు E.P షెడ్యూలు ఆస్థిని ఎవరైనా పాడుకొనదలచిన ది.03-08-2023వ తేదిన ఉ.10-30 ని॥లకు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై సదరు E.P లో కోర్టు వారి నియమ నిబంధనలకు లోబడి, సదరు పై కోర్టు వారు నిర్వహించు వేలములో పాల్గొని పాటపాడు కొనవచ్చును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులనుసరించి)

గన్నవరం,
20-07-2023

D.BADARINADH,
Advocate,
Gannavaram,
Krishna Dt-521101,
A.P, Cell:9440778676.

గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు : జోగి

గూడూరులో పరిశీలిస్తున్న మంత్రి రమేష్

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పెందుర్రు గ్రామ మేజర్ డ్రైయిన్ గుర్రపు డెక్క, నాచుతో పూర్తిగా పేరుకుపోయి సాగునీటి సరఫరాకు అంతరాయం కలగటంతో పాటు పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచి ఉండటంతో రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి క్రేన్ సహాయంతో గురవుడెక్క, నాచు తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. బంటుమిల్లి పట్టణంలోని జగనన్న కాలనీని సందర్శించి సైట్ లెవెలింగ్ పనులు చేపట్టడానికి ఇప్పటికే రూ.1.02 కోట్లు నిధులు మంజూరయ్యాయని, మరో 88 లక్షల రూపాయలతో జగనన్న కాలనీలో అంతర్గత రహదారులు నిర్మాణ పనులు మొదలు పెట్టి అతి త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జగనన్న కాలనీలో లెవలింగ్ పనులు, రహదారి నిర్మాణాలు వెంటనే మొదలుపెట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెద తుమ్మిడి గ్రామంలో ఉన్న మేజర్ డ్రెయిన్‌ను మంత్రి పరిశీలించి గుర్రపు డెక్క, నాచు తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల చిన్నబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్‌రావు, మండల అధ్యక్షుడు మలిశెట్టి రాజబాబు, ఎంపీటీసీ కమల్ బాష, సుజ్ఞానం మహేష్, చిటికినేని భాస్కరరావు, ఆర్‌బికె చైర్మన్ పత్తి సుందరయ్య. మట్టా నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం లోని పలు గ్రామాల్లో మంత్రి జోగి రమేష్ మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా కంకటావ కత్తులు వారి పాలెం గ్రామాల మధ్య కాలువ మీద ఉన్న తూముల వంతెనను పరిశీలించి చిన్న తూముల స్థానంలో పెద్దవాటిని వేసి ప్రజలు రాకపోకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదేవిధంగా నీటి సరఫరా సాఫీగా సాగటానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముక్కొల్లు గ్రామంలోని మేజర్ డ్రైన్ లో పేరుకుపోయిన గుర్రపు డెక్క మరియు నాచు అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం తొలగింపు పనులను ప్రారంభించారు గుర్రపు డెక్క మరియు నాచు తొలగింపు వల్ల వేలాది ఎకరాలు ముంపు బారి నుంచి తప్పుకోవడమే కాక సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండబోవన్నారు. గురిజేపల్లి గ్రామంలో భారీ వర్షాల వల్ల కాలువలో నీరు అంతా పొంగిపొర్లి రహదారుల మీదకు వచ్చి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని జోగి రమేష్ దష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రహదారులపై నిలిచిన నీరును దారి మళ్ళించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇళ్లలోకి మురుగునీరు

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి హాస్పటల్ దగ్గర కాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేక కొద్దిపాటి వర్షానికి మురుగునీరు ఇళ్ల ముందు నిలిచిపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత డబ్బులతో డ్రైనేజీ నిర్మించుకున్నా పంచాయతీ వారు శుభ్రం చేయడంలేదని వారు చెబుతున్నారు. ఈ వర్షాకాలంలో మురుగువాసనతో, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. గతంలో అనేకసార్లు సిపిఎం ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చామని సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు తెలిపారు. ఇప్పుడైనా అధికారులు స్పందించి డ్రైనేజీ సౌకర్యం కల్పించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

మరుగుదొడ్డి నిర్మిస్తే రూ.12 వేలు : ఎండిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో గృహనిర్మాణాలతో పాటు మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు ప్రభుత్వం రూ.12 వేలు మంజూరు చేస్తుందని ఎండిఒ జి.శేషగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లే అవుట్లలోగానీ, సొంత స్థలాల్లోగానీ గృహనిర్మాణ లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకుంటే స్వచ్ఛాంధ్ర మిషన్ ద్వారా రూ.12 వేలు నగదు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులకు అవగాహన కల్పించి జియో ట్యాగింగ్ చేయించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రంలో గృహ నిర్మాణం చేపట్టిన లబ్దిదారులను అవార్డులకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ డిఒ ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

పెనమలూరు: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ బుధవారం పెనమలూరు మండలం గంగూరు గ్రామంలో ఆర్‌బికె, గ్రామ సచివాలయం సందర్శించనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మంగళవారం గంగూరులో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు. గవర్నరు పటిష్టవంతమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించుట ఆర్ బి కే లో ప్రదర్శించిన బోర్డులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గవర్నరు ఆర్‌బికె సందర్శించినప్పుడు రైతులకు అందిస్తున్న సేవలు మట్టి నమూనా పరీక్షలు, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు ఇండెంట్లు కియోస్క్‌లో నమోదు చేయడం, ఎరువులు విత్తనాలు పురుగు మందులు రైతులకు విక్రయించడం, ట్యాబ్ లో ఈక్రాప్ నమోదు లైవ్ డెమో, బిజినెస్ కరస్పాండెంట్ల లావాదేవీలు ప్రదర్శించాలన్నారు. రైతులతో మాట్లాడేందుకు వీలుగా ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఇందుకోసం వివిధ ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులైన రైతులు వారు పొందిన పథకాల లబ్ది వివరించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డిఓ విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, జిల్లా ఉద్యానాధికారి జే.జ్యోతి, డిఆర్డిఏ పి డి పిఎస్‌ఆర్ ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ దివాకర్, తాసిల్దార్ శివయ్య, ఎంపీడీవో సునీత శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-గన్నవరం: ఇటీవల బదిలీలు, ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు జీత భత్యాలు చెల్లించే విధంగా సత్వరమే చర్యలు తీసుకోవాలని పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కె. హరిశరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గన్నవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంగ్త్‌ను వెంటనే సంబంధిత ఖజానా కార్యాలయాలకు పంపి, డిడిఓలకు బిల్లులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రెండు నెలల నుండి జీత భత్యాలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రాంట్‌ను 20 శాతం మాత్రమే ఇవ్వడం వల్ల ప్రధానోపాధ్యాయులు తమ వ్యక్తిగత నగదుతో పాఠశాలకు కావాల్సిన సదుపాయాలను సమకూర్చారని, మిగిలిన 60 శాతం గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

శ్మశానవాటికలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఆనందపురం దళితవాడ శ్మశానవాటికలోని చెరకు, కంద పంటలను అధికారులు మంగళవారం తొలగించారు. స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉయ్యూరు ఆర్‌డిఓ ఎన్.విజయకుమార్, తహశీల్దారు కె.మస్తాన్‌రావు స్పందించారు. రెవెన్యూ సిబ్బందితో శ్మశానవాటికలోని పంటలను తొలగించి, గ్రామపంచాయతీకి చెందిన స్థలమనే బోర్డును అక్కడ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంభం రమేష్‌బాబు, మాజీ ఎంపిటిసి బొల్లెద్దు రాజశేఖర్, బేతపూడి జోగేశ్వరరావు, బందెల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న కిడ్నీ డయాలసిస్ కేంద్రం పనులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు డి సి ఎస్ ఎస్ ఇందిరాదేవి అపోలో మేనేజర్ మధు తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్లో అవనిగడ్డకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు కోరిక మేరకు అవనిగడ్డ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే అపోలో సహకారంతో ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని పిపి యూనిట్ భవనాలు కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నారు ఈ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ స్థలం సమస్య వల్ల డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కొంత ఆలస్యం జరిగిందని చెప్పారు త్వరలోనే ఏర్పాట్లను పూర్తి చేసి డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు ఈ ఏర్పాట్లకు తోడ్పాటు అందిస్తున్న అపోలో సంస్థకు కతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు డి సి హెచ్ ఎస్ ఇందిరాదేవి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని కిడ్నీ రోగులు విజయవాడ గుంటూరు లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్నారని ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం పనిచేయడం ప్రారంభిస్తే వారికి ఎంతగానో తోడ్పాటుగా ఉంటుందని చెప్పారు అదేవిధంగా ఎమ్మెల్యే రమేష్ బాబు కోరిక మేరకు ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ మూడు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు ఎమ్మెల్యే రమేష్ బాబు డయాలసిస్ కేంద్రానికి దగ్గర్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాజబాబును కోరడంతో ఆయన స్పందించి ఆర్వో షెడ్డు కు మూడు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు ఇందుకు జిల్లా కలెక్టర్కు ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ జయకుమార్, జడ్పిటిసి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తరిమికొట్టాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకు ముఖ్యమంత్రి బీర్‌సింగ్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక సంఘం డిమాండ్ చేసింది. ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వారా పాపారావు మాట్లాడుతూ దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలను తరిమికొట్టాలన్నారు. కెవిపిఎస్ నాయకులు పిడుగు దేవసహాయం, ఓం జీసస్ అల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు గోట్రు కోటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై, గిరిజనులపై, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావు, ఐక్య వేదిక నాయకులు దారం నిరంజన్, చాట్ల ప్రదీప్, గురజా సాంబశివరావు, అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కోఆర్డినేటర్ పెయ్యల సురేష్, కెవిపిఎస్ నాయకులు మేకల అనిల్, దారా సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం:** మణిపూర్‌లో మతం పేరుతో అల్లర్లు సృష్టించిన బిజెపిని గద్దెదించాలని గన్నవరం సిపిఐ ఏరియా కార్యదర్శి పెద్దు వాసుదేవరావు కోరారు. మంగళవారం గన్నవరంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కట్రాగడ్డ రామచంద్ర, జోషి, కటవరపు విజయరావు, పడమట నరేష్, వెంగళ్ల శివయ్య, నూతక్కి మోహన్‌రావు పాల్గొన్నారు.

గుర్రపుడెక్కతో ఇక్కట్లు

ప్రజాశక్తి-చల్లపల్లి: ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యం కారణంగా కాలువలలో గుర్రపుడెక్క, చెత్త, చెదారంతో నిండటంతో కాలువలో నీటి సరఫరా జరగక పోవటంతో పల్లపు ప్రాంతాలు నీటమునుగుతున్నాయి. మురుగు కాలువను తలపించేలా చల్లపల్లి ఆరవ నంబర్ కాలువలో కబేళా రోడ్డులో పుట్ట సమీపంలో గుర్రపు డెక్క, చెత్తాచెదారం నిండుకుపోయింది. దీంతో నీటి సరఫరా దిగువకు నిదానంగా వెళ్లటం, వంతెన వద్ద గుర్రపుడెక్క, చెత్త పట్టుకుపోవటంతో నీరు ఎగదన్ని ఎస్టీ కాలనీలోకినీరు ప్రవేశించింది. వేసవిలో ఇరిగేషన్ శాఖ కాలువ లలో పూడిక పనులు చేయించినట్లయితే నేడు ఇపరిస్థితి వచ్చేది కాదని కాలనీ వాసులు అధికారులపై మండిపడుతున్నారు. ఈ కాలువ ఆయకట్టు క్రింద సాగగుతున్న దిగువ పంటపొలాలు ప్రతి ఏడు ముంపుకు గురవుతాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు ప్రవేశించిన ఎస్సీ కాలనీ ప్రాంతాన్ని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కార్యదర్శి పివి.మాధవేంద్రరావులు పరిశీలించారు. రైతులు సమస్యలు తెలియచేయగా ఇరిగేషన్ ఏఈ జనార్దన్ కు సర్పంచ్ కష్ణకుమారి ఫోన్ చేసి సమస్యలను తెలియచేసారు. కాలువను పరిశీలించిన ఏఈ పనులు చేయిస్తానని హామీఇచ్చారు.

జనసేన నిరసన

ప్రజాశక్తి-గుడివాడ: జనసేన నాయకులు వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక బసుసాండ్ పూర్తిగా మునిగిపోవడంతో జనసేన నాయకుల పాలంకి సారధి అధ్వర్యంలో వినుతంగా గోడపై ఉన్న జగన్ చిత్రపటం వద్ద దండపెట్టి మా బసుసాండ్‌కు మోక్షం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ మా నమ్మకం మీరే అన్నందుకు గత నాలుగేళ్లుగా జగన్, కొడాలి నాని గుడివాడ ప్రజలను హీనస్థితికి చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి చూస్తే గుడివాడ పరిస్థితి ఏంటో అర్ధం అవుతుందన్నారు.

ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్ భారాలు ఆపకపోతే ఉద్యమమే

24వ డివిజన్‌లో ప్రజాబ్యాలెట్ కార్యక్రమంలో సుబ్బారావు

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజా బ్యాలెట్ ద్వారా ప్రజలు నిరసన తెలియజేయాలని సిపిఎం పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు వై సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ రోజు 24 డివిజన్ లోని కస్తూరిబాయిపేట గ్రంథాలయం వద్ద ప్రజాబ్యాలెట్ కార్యక్రమం మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ... విద్యుత్ సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ వినియోగదారులను ప్రభుత్వం నిలువ దోపిడి చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి విద్యుత్ భారాలు వేల కోట్లు పెంచేసి ప్రజలకు షాక్ ఇస్తున్నాయని అన్నారు. ప్రజల కళ్ళుగప్పి సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన 6 వేల కోట్ల రూపాయలు భారం వేసిందన్నారు. సిపిఎం చేపట్టిన విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ఓటు ద్వారా తమ నిరసన తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం 24 డివిజన్ కార్యదర్శి కే.గురుమూర్తి, నాయకులు బి .లక్ష్మణరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో రక్తహీనత సమస్య

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : మహిళలు, బాలికలకు ఎక్కువ మందికి రక్తహీనత సమస్య వస్తుందని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అత్యంత అవసరమని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాల యం రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికా రెడ్డి అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజిస్టు సొసైటీ ఆఫ్ విజయవాడ ఆధ్వర్యంలో అనీమియా అనే అంశంపై మంగళవారం నగరంలోని హెూటల్ లెమన్ ట్రీ నందు కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన డాక్టర్ రాధికారెడ్డి మాట్లాడుతే రక్తహీనత సమస్య అనేది నేడు కౌమార దశలో ఉన్న బాలికలు, స్త్రీలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రక్తహీనతపై అవగాహన కల్పించడంతో పాటు దాని వలన వచ్చే సమస్యలు, తీసుకునే జాగ్రత్తలతో పాటు అరికట్టేందకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో తెలియచేయాలన్నారు. సాదారణంగా 12 సంవత్సరాల వయసులోపు ఉన్న ప్రతి అమ్మాయికి 12 ఎం.జి. హిమోగ్లోబిన్ ఉండాలన్నారను. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు హృషికేష్ పాయ్, డాక్టర్ వి.సంపత్‌ఖుమార్, డాక్టర్ గీతేంద్ర శర్మ, గైనకాలజిస్టులు డాక్టర్ సజన గోగినేని, డాక్టర్ కవిత చలసాని పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ : ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి వి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సర్కిల్-1 కార్యాలయంలో మంగళవారం మొబైల్‌కోర్టు జరిగింది. సర్కిల్-1 పరిధిలో 12 మందిపై మొబైల్‌కోర్టులో చార్జి షీట్ దాఖలుచేసి, వారి వద్ద నుంచి రూ. 5,170 అపరాధ రుసుం కింద వసూలు చేశారు. రోడ్లపై చెత్త వేసిన వారు, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టేవారు, రోడ్ల పైన పెంపుడు జంతువుల్ని వుంచు వారు మరియు లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించు చున్న వారిపై కేసులు నమోదుచేశారు. వీరందరిపై కేసు నమోదు చేసి, అపరాధ రుసుం వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో 38, 40,44,51 డివిజన్ శానిటరీ ఇనిస్పెక్టర్లు, ఎస్.ఎస్‌లు పాల్గొన్నారు.

ఆటో, మోటార్ కార్మికులకు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ధర్నాలో నేతల డిమాండ్ - వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం విజయవాడ అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్‌లో ఆటో, మోటారు కార్మికులు మహాధర్నా నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పెద్దఎత్తున జరిగిన ఈ మహా ధర్నాలో ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వేలాది రూపాయలు జరిమానాలు, కఠినమైన శిక్షలు పడే జీవో నెంబర్ 21. రద్దు చేయాలని, 'ఈ' చలానాలు రద్దు, పార్కింగ్ ప్లేస్‌లు ఏర్పాటు చేయాలని, ఆటోలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని కార్మికులు నినాదాలు చేశారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ఆటో, మోటార్ కార్మికులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నాయని, ఆటో కార్మికులను వేధిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలు, ఇన్సూరెన్స్ రేట్లు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ ఆటో కార్మికుల ఆదాయంలో సగభాగం దోచుకుతింటోందన్నారు. పార్లమెంట్లో మోటార్ వెహికల్ చట్ట సవరణ చేసి కార్మికులు దోపిడీకి గురయ్యేలా చేస్తోందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కొంతమంది ఆటో యజమానులకే వాహన మిత్ర పథకం కింద ఏడాదికి రూ.10 వేలు ఇస్తూ నెలలోనే జరిమానాల రూపంలో వేలకు వేల రూపాయలు వసూలు చేస్తోంద న్నారు. వోలా, ఊబర్, రాపిడ్ వంటి విదేశీ యాప్‌లు ప్రవేశపెట్టి ఆటో, ట్యాక్సీ కార్మికులకు కిరాయిలు లేకుండా విదేశీ సంస్థలకు కోట్ల రూపా యలు కట్టబెడుతోందన్నారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఆర్‌టిఒ సిబ్బంది, పోలీసులు స్పెషల్ డ్రైవ్ పేరుతో 'ఈ' చలానాలు వసూలు చేస్తున్నారని, భారీగా జరిమానాలు విధిస్తూ ఆటో కార్మి కుల కుటుంబాలను అప్పులపాలు చేస్తున్నారని విమర్శిం చారు. విజయవాడలో వేలాది మంది ఆటో కార్మికులు ఉన్నా వారికి ఎక్కడా పార్కింగ్ ప్లేసులు ఇవ్వటంలేదని అన్నారు. బస్టాండు, రైల్వేస్టేషన్లలో ఉన్న ప్రీపెయిడ్ బూతుల్లో 15 ఏళ్లుగా ఉన్న పాత రేట్ల ఆధారంగానే ఆటో కిరాయిలు పంపడం వల్ల కార్మికులకు గిట్టు బాటుకావడం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో యూని యన్ నగర నాయకులు బి.రూబెన్ కుమార్, ఎం.హను మంత రావు, ఎస్.కె దుర్గావళి, డి.కోటయ్య, ఎ.నాగబ్రహ్మం, పి.తిరు పతయ్య, జి.శ్రీనివాస్, విజ్జి భాస్కరరావు, పడగల గణేష్ (చిన్న) తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

తొలగించిన రైల్వే కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

డిఆర్‌ఎం కార్యాలయం వద్ద ధర్నాలో ఎ.కమల డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎ.కమల హెచ్చరించారు. విజయవాడ రైల్వే స్టేషన్లో సుమారు 250 మంది రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు 15 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విజయవాడ డిఆర్‌ఎం కార్యాలయం వద్ద మంగళవారం రైల్వే కాంటాక్ట్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎ.కమల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గతంలో పనిచేసిన కాంట్రాక్టర్ గిరికే తిరిగి కొత్త కాంట్రాక్ట్ వచ్చిందని, ఇప్పుడు అంతమంది కార్మికులు తనకు అవసరం లేదని చెప్పి సుమారు 150 మంది కార్మికులను విధుల నుండి తొలగించడం దుర్మార్గమన్నారు. గత నెలలో పనిచేసినా వేతనాలు ఇవ్వలేదన్నారు. 15 రోజుల నుంచి విధులు రావద్దని చెప్పడంతో కార్మికులు అప్పులు చేసుకుని జీవనం సాగించాల్సి వస్తోంద న్నారు. పాత వారిని కాదని వారి స్థా నంలో కొత్తవారిని ఎలా పనిలో పెట్టుకుం టారని ఆమె ప్రశ్నించారు. "మా పని మాకే కావాలి, కొత్తవారిని పని నుండి ఆపాలి" అని కార్మికులు చేసిన నినాదాలతో డిఆర్‌ఎం కార్యాల యం దద్దరి ల్లింది. ఇప్పటికైనా రైల్వే అధికారులు కూడా జోక్యం చేసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం డిఆర్‌ఎంకు వినతిపత్రం అందజేశారు. డిఆర్‌ఎం స్పందిస్తూ సాధ్యమైనంత వరకు కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి ఈ.వి నారాయణరావు, రైల్వే కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కార్మికులు

విద్యుత్ భారాలపై పలు డివిజన్లలో ప్రజా బ్యాలెట్

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ భారాలను ఉపసంహరించుకోక పోతే మరో బషీర్‌బాగ్ లాంటి ఉద్యమానికి తెరలేపాల్సి ఉంటుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. విద్యుత్ భారాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణలంక 21వ డివిజన్ సబ్-వే సెంటర్ ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. డివిజన్ ప్రజలతో పాటు ఆయా ప్రాంతాల ప్రజలు విరివిగా పాల్గొని భారాలకు వ్యతిరేకంగా బ్యాలెట్ పేపర్ ద్వారా తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్లు ప్రజలపై భారాలు మోపడం దారుణమని, ఈ భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చిపెట్టడానికి కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు భారాన్ని రుద్దుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోరాడ రమణ, ఎ.లక్ష్మణకుమార్, కొరివి శివాజీ, వి.గోపి, రాజా రమేష్, ఈశ్వరరావు, నాని పాల్గొన్నారు.

17వ డివిజన్‌లో...

21వ డివిజన్‌లో...

17,18 డివిజన్లలో...

రాణిగారితోట 17,18 డివిజన్ల పరిధిలోని సుందరయ్య గ్రంథాలయం సెంటర్‌లో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. రెండు డివిజన్లలోని ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ నిరసనను బ్యాలెట్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మిన చంద్రశేఖర్, వరప్రసాద్, కందుకూరి వెంకటేశ్వరరావు, ఈశ్వర్, యు.ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నెలవారీ జీతాలిప్పించాలని వినతి

ప్రజాశక్తి - నందిగామ : న్యూఢిల్లీలోని పార్లమెంటు భవన్‌లో పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని, కింజారపు రామ్మోహన్ నాయుడులను పార్లమెంట్లో కలిసి గ్రామపంచా యతీలో చేయు పారిశుధ్య కార్మికులకు గ్రీన్ అంబాసిడర్లు నెల నెల జీతాలు రావడం లేదని వారిని కూడా ఉపాధి హామీ పథకంలో చేర్చి వారికి నెలవారీగా జీతాలు వచ్చేటట్లు చూడాలని చందర్లపాడు మాజీ జడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్ ప్రసాద్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాములూరి మధు, దాసరి ప్రభు, నల్లని రవి, కొత్త పట్టయ్య, పాల్గొన్నారు.

పొలిటికల్ పార్టీలతో సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ.రవీంద్రరావు అధ్యక్షతన నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయంలో 83 నందిగామ నియోజకవర్గ పొలిటికల్ పార్టీస్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాములపై బూత్ లెవెల్ ఆఫీసర్స్‌తో హౌస్ టూ హౌస్ సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాను పరిశీలించి సవరణలు చేయడం జరుగుతుందని ఈ సర్వేకు నియోజకవర్గంలోని అన్ని పొలిటికల్ పార్టీలు వారు నాణ్యతమైన ఓటర్ల జాబితాను రూపొం దిచుటకు సహకరించగలరని తెలిపారు. ఈ సమావేశానికి నందిగామ ఏఈఆర్‌ఓ, నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జి కోట వీరబాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ తదితరులు హాజరయ్యారు.

వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి వత్సవాయి: వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన దళిత, మైనార్టీలకు చెందిన అసైన్డ్ భూములు మండలంలోని చిల్లకల్లు రెవిన్యూ పరిధిలో గల కొంగర మల్లయ్య గట్టు సమీపంలోని ఆర్‌ఎస్ నెంబర్ 133/2 133/3, 261 నుండి 269 మరియు 127, 1 నుండి 8 వరకు గల 70.28 ఎకరాల భూమికి సంబంధించి పట్టాలు ఇవ్వాలని కోరుతూ వత్సవాయి మండలం భీమవరం గ్రామస్తులైన లబ్ధిదారులు మంగళవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన 40 మంది దళిత, మైనార్టీ కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు 1974 నుండి ఆ భూమిని సేద్యం చేసుకుంటున్నారని, గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వానికి ఆ భూములకు పట్టాలు ఇప్పించాలని విన్నవించుకున్నామని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ భూమిని సేద్యం చేసుకుంటున్నా రైతులకు పట్టాలివ్వాలని మంత్రివర్గం నిర్ణయించిందని కాబట్టి అసైన్ భూములు సాగు చేసుకుంటున్న తమకు పట్టాలించాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.